# దీవెనాంజలి



ఆదిలాబాద్ గురుపీఠం

మొదటి ముద్రణ : సెప్టెంబర్ 2021
ప్రతులు : 1000

ముద్రణానుమతి

మహా ఘన ప్రిన్స్ అంతోని తండ్రి గారు

ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు

***

ఆదిలాబాద్ గురుపీఠ విశ్వాసుల ఉపయోగార్థమై

ఈ ప్రార్థన పుస్తకము ముద్రించబడినది

**ప్రతులకు సంప్రదించండి**

జీవస్వరం
బిషప్స్ హౌస్
మంచిర్యాల- 504 208
జిల్లా: మంచిర్యాల, తెలంగాణ
ఫోన్ : 9398764408

Jeevaswaram
Bishop's House
Mancherial - 504 208
Dist. Mancherial, T.S.
Cell : 9398764408

# విషయ సూచిక

1. దేవాలయ నిర్మాణ ప్రారంభం................................ 05
2. గురునిలయ నిర్మాణ ప్రారంభం............................ 09
3. గురు నిలయ భవనాశీర్వాదము........................... 11
4. మఠవాసుల భవన నిర్మాణ ప్రారంభం....................... 19
5. మఠవాసుల భవనాశీర్వాదము.............................. 21
6. గురు/మఠవాస శిక్షణ భవనాశీర్వాదము.................... 28
7. పాఠశాల నిర్మాణ ప్రారంభం............................... 35
8. పాఠశాల భవనాశీర్వాదము................................. 38
9. వ్యాపార భవన ప్రారంభం.................................. 45
10. వ్యాపార భవనాశీర్వాదము................................ 47
11. ఆసుపత్రి ఆశీర్వాదం....................................... 54
12. కార్యాలయ భవన ఆశీర్వాదం............................. 60
13. యేసు ప్రభు రూపము / స్వరూపము ఆశీర్వదించు ప్రార్ధన.. 66
14. సిలువను ఆశీర్వదించు ప్రార్ధన............................ 67
15. మరియతల్లి రూపము/స్వరూపము ఆశీర్వదించు ప్రార్ధన..... 68
16. జపమాల ఆశీర్వదించు ప్రార్ధన........................... 69
17. పునీతుల రూపము/ స్వరూపము ఆశీర్వదించు ప్రార్ధన....... 70
18. పవిత్ర వస్తువుల ఆశీర్వాదం................................ 71
19. జెండా ఆవిష్కరణ ప్రార్ధన.................................. 72
20. జెండా అవరోహణ ప్రార్ధన................................. 74
21. గ్రోటొ ఆశీర్వాద ప్రార్ధన................................... 76
22. పవిత్ర జల ఆశీర్వాదం..................................... 83
23. పద్నాలుగు స్థలాల ఆశీర్వాద ప్రార్ధన...................... 84
24. దీక్ష ప్రారంభం............................................ 85
25. దీక్ష విరమణ............................................. 86

26. పుస్తకాలు, చదువుకు సంబంధించిన వస్తువుల ఆశీర్వాదం.. 87
27. పరీక్షలకు సిద్ధపడే విద్యార్థుల ఆశీర్వాదం.................. 88
28. వాహనముల ఆశీర్వాదం.................................. 89
29. విత్తనములను/పనిముట్లను ఆశీర్వదించు ప్రార్థన............ 91
30. పశు పక్ష్యాదులను ఆశీర్వదించు ప్రార్థన..................... 92
31. బావి/బోరును ఆశీర్వదించు ప్రార్థన.......................... 93
32. మృతుల దినాచరణ ప్రార్థన............................... 94
33. ఆహార ఆశీర్వాద ప్రార్థన.................................. 100
34. అన్న ప్రాసన సందర్భమున చేయు ప్రార్థన.................. 101
35. పుట్టు వెంట్రుకలు తీయు సందర్భమున చేయు ప్రార్థన........ 102
36. చెవులు కుట్టించు సందర్భమున చేయు ప్రార్థన.............. 103
37. అక్షరాభ్యాస సందర్భమున చేయు ప్రార్థన.................. 104

# దేవాలయ నిర్మాణ ప్రారంభం

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ.....

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక

గురువు : మానవ నిర్మితమైన దేవాలయములలో సంతోష పూర్వకముగా నివసించి మా ప్రార్థనను ఆలకించి మమ్ములను దీవిస్తున్న మా ప్రభువైన దేవా, మీ మహిమ కొరకు దేవాలయమును నిర్మించే దాక నిద్రించను అని పలికిన దావీదు వలె మేము ప్రారంభిస్తున్న ఈ దేవాలయ నిర్మాణాన్ని ఆశీర్వదించుమని ప్రార్థించుచున్నాము. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

## కీర్తన 127

గురువు : ప్రభువు ఇల్లు కట్టని యెడల దానిని కట్టు
వారి శ్రమ వ్యర్థమగును.

అందరు : ప్రభువు నగరమును కాపాడని యెడల
కావలి వారు మేల్కొని యుండి లాభము లేదు.

గురువు : వేకువనే నిద్రలేచి, రేయి ప్రొద్దుపోయిన
దాక మేల్కొని యుండి, కష్టపడి పనిచేసి
పొట్టకూడు సంపాదించుకొనుట వ్యర్థము.

అందరు : ప్రభువు తాను ప్రేమించు ప్రజలకు వారు నిద్రించుచనపుడును సంపదలొసగును.

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మలకు స్తుతి కలుగును గాక

అందరు : ఆదిలోవలె అంత్యము వరకు ఆమెన్.

## సువిశేష గీతం

## సువిశేషం

## మత్తయి 16, 13-18

పరిచార: మనమందరము సంతోషముతోను, భక్తితోను ఈ విధమున ప్రార్థన చేయుదము, "ప్రభువా మా ప్రార్థన ఆలకించండి."

అందరు: ప్రభువా మా ప్రార్థన ఆలకించండి.

పరిచార : పేతురు అనే రాతిపై శ్రీసభకు పునాది వేసిన ప్రభువా! నరక శక్తులను అణచివేసి మీ శ్రీసభను నిరంతరం సంరక్షింపుమని మిమ్ము మేము వేడుకొనుచున్నాము.

అందరు : ప్రభువా మా ప్రార్థన ఆలకించండి.

పరిచార : యెరూషలేం దేవాలయంలో అమర్యాదగా ప్రవర్తించిన వారిపై కోపగించి, వారిని బయటకు పంపిన ప్రభువా! నిర్మాణ సమయంలో దేవాలయ పవిత్రతకు భంగం వాటిల్లకుండా తోడ్పడుము అని మిమ్ము మేము వేడుకొనుచున్నాము.

అందరు : ప్రభువా మా ప్రార్థన ఆలకించ ండి.

పరిచార : .........(తిరుకుటుంబ) నామమున నిర్మింపబడు ఈ దేవాలయంలో సమావేశమగు విశ్వాసుల కొరకు, ఈ ప్రాంతంలోని ప్రజలందరి కొరకు మిమ్ము మేము వేడుకొనుచున్నాము.

అందరు : ప్రభువా మా ప్రార్థన ఆలకించండి.

పరిచార : ఈ దేవాలయ నిర్మాణం కొరకు సహాయాన్ని అందిస్తున్న వారిని, ఉపకారులను, దాతలను, పని వారిని దీవించుమని మిమ్ము మేము వేడుకొనుచున్నాము.

అందరు : ప్రభువా మా ప్రార్థన ఆలకించండి.

పరిచార : పరిశుద్ధ ............ పోపు గారి కొరకు, మా అతిశ్రేష్ఠ పీఠాధిపతులు ...గారి కొరకు, మా పీఠాధిపతులు ..... గారి కొరకు, తదితర పీఠాధిపతులు కొరకు, వారి సహ సేవకుల కొరకు మిమ్ము మేము వేడుకొనుచున్నాము.

అందరు : ప్రభువా మా ప్రార్థన ఆలకించండి.

పరిచార : పిత, పుత్ర, పవిత్రాత్మలకు మనలను సమర్పించు కొందము.

అందరు : మా దేవుడైన ప్రభువా, మీకు మమ్ము సమర్పించు కొనుచున్నాము.

గురువు : "నీవు పేతురువు, ఈ రాతి మీద నా సంఘమును నిర్మించెదను" అని పలికిన మా ప్రభువా, మీ మహిమార్థం నిర్మించబడుతున్న ఈ దేవాలయపు పునాది రాయిని + ఆశీర్వదించండి. ఈ రాతిపై నిర్మింపబడుతున్న దేవాలయం పాపులకు పశ్చాత్తాపమును, బాధపడువారికి ఓదార్పును, మీ నామమున మొర పెట్టువారికి దీవెనలు దయచేయును గాక. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును, + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

(పునాది రాతిపై పవిత్ర జలమును చల్లి ధూపించుదురు. గురువు పునాది రాతిని నిశ్చయించబడిన స్థలములో ఉంచి సిమెంటు వేయుదురు. అనంతరం పవిత్ర జలమును చల్లి ధూపించుదురు)

గురువు : సకలమును సృష్టించి పరిపాలిస్తున్న మా దేవా! భవన నిర్మాణానికవసరమైన తెలివి తేటలను మానవులకు అనుగ్రహించిన ప్రభువా! మీ మహిమార్థం మరియు మా ఉపయోగార్థం ప్రారంభించబోయే ఈ దేవాలయ నిర్మాణాన్ని ఆశీర్వదించండి. "ప్రభువు ఇల్లు కట్టని యెడల దానిని కట్టిన వారి శ్రమ వ్యర్థమగును" అనే వాక్యానుసారం మీ మీద ఆధారపడి ప్రారంభించే ఈ దేవాలయ నిర్మాణమునకు తోడ్పడండి. ఆటంకాలను తొలగించి సురక్షితంగా దేవాలయ నిర్మాణం పూర్తియగునట్లు అనుగ్రహించండి. ఈ దేవాలయ నిర్మాణానికి సహాయం చేస్తున్న వారిని, సహకరిస్తున్న వారిని, పని చేయువారిని, సంఘస్థులను, ఈ గ్రామ ప్రజలను దీవించండి. ఇప్పుడును, ఎప్పుడును, + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

## గురునిలయ నిర్మాణ ప్రారంభం

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ.....

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక

గురువు : మా ప్రభువైన దేవా ! నూతనముగా నిర్మించబోయే ఈ గురునిలయమును మీ నివాస స్థలముగా చేసికొనుమని ప్రార్థించుచున్నాము. మీ చిత్తమును నెరవేర్చి మీ నామ మహిమకై జీవించు అనుగ్రహం గురువులకు దయ చేయండి. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

### కీర్తన 127

గురువు : ప్రభువు ఇల్లు కట్టని యెడల దానిని కట్టు వారి శ్రమ వ్యర్థమగును.

అందరు : ప్రభువు నగరమును కాపాడని యెడల కావలి వారు మేల్కొని యుండి లాభము లేదు.

గురువు : వేకువనే నిద్రలేచి, రేయి ప్రొద్దుపోయిన దాక మేల్కొని యుండి, కష్టపడి పనిచేసి పొట్టకూడు సంపాదించు కొనుట వ్యర్థము.

అందరు : ప్రభువు తాను ప్రేమించు ప్రజలకు వారు నిద్రించునపుడును సంపదలొసగును.

గురువు : పిత పుత్ర పవిత్రాత్మలకు స్తుతి కలుగును గాక
అందరు : ఆదిలోవలె అంత్యము వరకు ఆమేన్.

## సువిశేష గీతం

## సువిశేషం - లూకా 7, 24-29

గురువు : సకలమును సృష్టించి పరిపాలిస్తున్న మా దేవా ! భవన నిర్మాణానికవసరమైన తెలివి తేటలను మానవులకు అనుగ్రహించిన ప్రభువా! మీ మహిమార్థం మరియు మా ఉపయోగార్థం ప్రారంభించబోయే ఈ గురునిలయ నిర్మాణాన్ని ఆశీర్వదించండి. "ప్రభువు ఇల్లు కట్టని యెడల దానిని కట్టిన వారి శ్రమ వ్యర్థమగును" అనే వాక్యానుసారం మీ మీద ఆధారపడి ప్రారంభించే ఈ నిర్మాణమునకు తోడ్పడండి. ఆటంకాలను తొలగించి సురక్షితంగా భవన నిర్మాణం పూర్తియగునట్లు అనుగ్రహించండి. ఈ నిర్మాణానికి సహాయం చేస్తున్న వారిని, సహకరిస్తున్న వారిని, పని చేయువారిని, సంఘస్థులను, ఈ గ్రామ ప్రజలను దీవించండి. ప్రభువా! ఈ భవనపు మూల రాయిని ఆశీర్వదించుమని ప్రార్థిస్తున్నాము. పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున ఈ మూల రాయిని ఆశీర్వదిస్తున్నాము. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.
అందరు : ఆమెన్.

(పునాది రాతిపై పవిత్ర జలమును చల్లి ధూపించుదురు. గురువు పునాది రాతిని నిశ్చయించబడిన స్థలములో ఉంచి సిమెంటు వేయుదురు. అనంతరం పవిత్ర జలమును చల్లి ధూపించుదురు)

గురువు : మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును, + ఎల్లప్పుడును.
అందరు : ఆమెన్.

# గురు నిలయ భవనాశీర్వాదము

## సూచన

(భవనాశీర్వాద ప్రార్థన జరుగు గదిలో యేసు ప్రభుని స్వరూపం లేక సిలువ స్వరూపం, పరిశుద్ధ గ్రంథం, వెలిగించని క్రొవ్వత్తిని సిద్ధం చేయాలి. భవనాశీర్వాద ప్రార్థన ఇంటి ప్రధాన ద్వారం ముందు ప్రారంభమవుతుంది.)

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక

గురువు : "నీ దేశమును, నీ చుట్టు పక్కాలను, నీ పుట్టింటిని వదిలి నేను చూపు దేశమునకు వెళ్ళుము" అని పితరుడైన అబ్రహామును ఆదేశించిన ప్రభువైన దేవా, మీ పిలుపు విని, సమస్తమును వదిలి మిమ్ము అనుసరించుటకు వచ్చియున్న గురువులను సమృద్ధిగా ఆశీర్వదించండి. మీ కనికరమును బట్టి గురువుల కొరకు మీరు దయచేసిన ఈ గురు నిలయమును ఆశీర్వదించండి. నిత్యం పిత, పుత్ర, పవిత్రాత్మ సర్వేశ్వరా.

అందరు : ఆమెన్

(ఈ క్రింది ప్రార్థన చెప్తూ గురువు ప్రధాన ద్వారమును
సిలువ గుర్తు వేస్తూ ఆశీర్వదిస్తారు)

గురువు : పరిశుద్ధ సిలువ గుర్తుతో ముద్రింప బడుతున్న ఈ గురు నిలయము పిత, పుత్ర + పవిత్రాత్మ నామమున ఆశీర్వదించబడి పవిత్ర పరచబడుతుంది. సకల విధ దుష్టాత్మల తంత్రముల నుండి ఈ గురు నిలయము, దీనిలో నివసించు వారు విమోచింపబడి సంరక్షింపబడుదురు గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

(84వ కీర్తన పాడుతూ అందరు లోనికి ప్రవేశిస్తారు)

దేవా నీ భవనం ఎంత సుందరం
దానిలో నివసించే వారు ధన్యులు
కన్నులలో దివ్య జ్యోతి వెలుగుచున్నది
చెవులలో నీ దివ్యవాణి మ్రోగుచున్నది
నీవు లేక వేయిదినముల్ గడుపుటకన్న
నీ సన్నిధిలో ఏకదినం ప్రీతిదాయకం
అఖిలలోక నాయకా నీ పాదపీఠం
తిరువరములు నిండియున్న పుణ్యతీర్థం
నిత్యజీవమొసగు క్రొత్త ప్రేమ మందిరం
దేవదూతలు పాడుచున్న శ్రేష్ఠమందిరం

(ఈ క్రింది ప్రార్థన చెప్తూ గురువు క్రొవ్వత్తిని వెలిగిస్తారు)

గురువు : "లోకమునకు వెలుగును నేనే నన్ను అనుసరించు వాడు అంధకారమున నడవడు" అని పలికిన ప్రభువు ఈ గురునిలయమునకు ప్రకాశమై, జీవమై, మార్గ దీపమై ఉండును గాక.

అందరు : ఆమెన్

సకలమునకు ప్రభుదేవా
మేము మిమ్ము స్తుతించెదము
యేసు నాథా వినయముతో
ఆరాధించి పొగడెదము

మా దేహములకు ఉత్థానం
మా ఆత్మలకు నవజీవం
ఒసగే ప్రభువా ధన్యుడవు
ఆరాధించి పొగడెదము

లేక

అందరు : సకలమునకు ప్రభువా, మిమ్ము మేము స్తుతించుచున్నాము. యేసు క్రీస్తువా, మిమ్ము మేము మహిమ పరుచుచున్నాము. ఏలయన, మీరు మా శరీరములను జీవముతో లేపువారును, ఆత్మలను రక్షించువారునై యున్నారు.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : నా ప్రభువా, నిజముగా మీరు మా శరీరములను లేపువారును, ఆత్మలను రక్షించువారును, జీవమును నిత్యము పాలించు వారునై యున్నారు. మీకు నిరంతరము కృతజ్ఞత, ఆరాధన, స్తుతులు చెల్లించుట మా కర్తవ్యము. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

పరిచార : గళములెత్తి పాడుదము
కలసి మనము పాడుదము
అనవరతం జీవించు
సర్వేశ్వరుని స్తుతియించెదము

పరిచార : పరిశుద్ధుడైన ప్రభుదేవా
పరిశుద్ధుడైన బలవంతుడా
పరిశుద్ధుడైన అమరుండా
మాపై దయగా నుండండి

లేక

పరిచార : సహోదరీ సహోదరులారా ! గళమెత్తి
మీరు సజీవుడైన దేవుని కీర్తించండి.

అందరు : పరిశుద్ధుడైన దేవా, పరిశుద్ధుడైన
బలవంతుడా, పరిశుద్ధుడైన అమరుడా,
మాపై దయచూపండి.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : "మీరు నా ఆజ్ఞలను పాటించినచో నా ప్రేమలో నెలకొని ఉందురు" అని పలికిన ప్రభువా, మీ వాక్యమును వినుటకు, దానిని పాటించుటకు మాకు తోడ్పడండి. ద్రాక్ష చెట్టును అంటి పెట్టుకొని ఉన్న కొమ్మలవలె అధికముగా ఫలించుటకు గురువులను అర్హులను చేయండి. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

పరిచార : మనమందరము భక్తి శ్రద్ధలతో పవిత్ర
సువిశేషమును ఆలకించుదము.

గురువు : సమాధానము + మీతో నుండునుగాక

అందరు : మీ తోను మీ అత్మతోను నుండును గాక

గురువు : పునీత యోహాను గారు ప్రకటించిన మన
ప్రభువైన యేసు క్రీస్తు పవిత్ర సువిశేషము

**యోహాను 15: 12-20**

అందరు : మన ప్రభువైన క్రీస్తునకు స్తుతి స్తోత్రములు.

**వేడుదల**

పరిచార : మన మందరము సంతోషముతోను, భక్తి శ్రద్ధలతోను
ఈ విధమున ప్రార్థన చేయుదము. "ప్రభువా! మా
ప్రార్థన ఆలకించండి

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : కొండపై కట్టబడిన పట్టణం వలె, రాతిపై నిర్మింపబడిన భవనం వలె, మీకు సాక్ష్యమిచ్చుటకు గురువులను దీవించుమని ప్రార్థించు చున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : సువిశేష భాగ్యములైన దీనత, బ్రహ్మచర్యం, విధేయతలను లోపము లేకుండా పాటించుటకు గురువులను దీవించుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : మీ ప్రియ కుమారుడు తనను తాను రిక్తుని చేసుకున్నట్లు వీరు కూడా లోకాశలకు లోను కాకుండా నమ్మదగిన తనముతో జీవించుటకు గురువులను దీవించుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : సమస్తమును తృణీకరించి మిమ్ము వెంబడించుటకు గురువులకు శక్తి నొసగుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : మీ సత్య సువార్తను మాటల ద్వారా మరియు జీవిత సాక్ష్యం ద్వారా ప్రకటించుటకు గురువులకు శక్తి నొసగుమని ప్రార్థించు చున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : ఈ భవనమును సందర్శించే మీ మందయగు ప్రజలు మీ ప్రేమను ఓదార్పును కరుణను పొందునట్లు ఈ భవనములో నివసించే గురువులను దీవించుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : క్రీస్తు శ్రీసభకు అధిపతియైన (పేరు) పాపుగారి కొరకు మా అతిశ్రేష్ఠ పీఠాధిపతులు .... (పేరు) గారి కొరకు, మా పీఠాధిపతులు ............ (పేరు) గారి కొరకు, తదితర పీఠాధిపతుల కొరకు వారి సహసేవకుల కొరకు మిమ్ము మేము ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి.

పరిచార : పిత, పుత్ర పవిత్రాత్మలకు మనలను సమర్పించుకొందము

అందరు : మా దేవుడైన ప్రభువా, మీకు మమ్ము సమర్పించు కొనుచున్నాము.

గురువు : ప్రేమకలిగిన తండ్రీ ! మీ పిలుపును స్వీకరించి మీకు పరిపూర్ణముగా సమర్పించుకున్న గురువులను, వారు నివసించబోతున్న/నివసిస్తున్న ఈ గురు నిలయమును + దయతో దీవించండి. గురువులు భూమికి ఉప్పుగా లోకమునకు వెలుగుగా ఉండునట్లు తోడ్పడండి. మానవాళి కోసం బలియైన క్రీస్తు వలే గురువులు మీ ప్రజల కోసం జీవితాన్ని బలిగా అర్పించే అనుగ్రహం దయచేయండి. యుగాంతములో వీరి కాపుదలకు అప్పజెప్పబడిన ప్రజలతో కలిసి పరలోకములో మిమ్ము స్తుతించు భాగ్యం వీరికి దయచేయండి. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

## యేసు నాథుని దివ్య హృదయమునకు ప్రతిష్ఠించు జపము

గురువు : యేసు నాథుని దివ్య హృదయమా (అందరు కలిసి) ఈ గురు నిలయమును, దీనిలో నివసించు వారిని మీకు సమర్పించుచున్నాము. ఈ భవనములో మీరే రాజుగా నుండి మా ప్రవర్తనములన్నియు ఆధీనపరుచుకొనండి. మేము చేయు

కార్యములను ఆశీర్వదించి, మా సంతోషములను పరిశుద్ధ పరచి దు:ఖములో ఓదార్పును దయ చేయండి. మాలో ఎవరైనను మిమ్ము నొప్పించిన యెడల మా తప్పులను క్షమించండి. ఈ భవనములో నున్నవారందరిని ఆశీర్వదించండి. మరణించిన మా గురువులను నిత్య సౌభాగ్యంలోనికి ప్రవేశింపజేయండి. మీ వద్ద చేరువరకు ఆత్మ సంబంధమును శారీరకమునైన సకల ఆపదల నుండి మమ్ము రక్షించండి. పరిశుద్ధ మరియ తల్లి విమల హృదయము, మా తండ్రియైన పునీత యోసేపు గారు మా సమర్పణను మీకు అర్పించి జీవిత కాలమంతయు దీని సజీవ స్మరణ మాలో నిలిపి ఉంచుదురు గాక. ఆమెన్

గురువు : యేసు నాథుని దివ్యహృదయమా

అందరు : మమ్ము అనుగ్రహించండి

గురువు : పరిశుద్ధ మరియ తల్లి విమల హృదయమా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : పునీత యోసేపు గారా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : పునీత మార్గరీతా మరియమ్మా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : మన ప్రభువైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మీ అందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.


అందరు : ఆమెన్

(గురువు భవనమంతటిని పవిత్ర జలముతో ఆశీర్వదించును)

## సమాపన ప్రార్థన

గురువు : (ప్రజలవైపు తిరిగి) కరుణామయుడైన ప్రభువు మిమ్ములను దీవించునుగాక. సువార్తకు సాక్ష్యులుగా జీవించుటకు గురువులకు తోడ్పడును గాక. ఈ గురునిలయమును, దీనిలో నివసించువారిని, ఈ విచారణను, సమస్తమును దేవుడు దీవించును గాక. ఈ పవిత్ర కార్యములో పాల్గొన్న వారందరిని దేవుడు ఆశీర్వదించును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లపుడును.

అందరు : ఆమెన్



# మఠవాసుల భవన నిర్మాణ ప్రారంభం

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ.....

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : మా ప్రభువైన దేవా! నూతనముగా నిర్మించబోయే ఈ మఠవాసుల భవనమును మీ నివాస స్థలముగా చేసికొనుమని ప్రార్థించుచున్నాము. మీ చిత్తమును నెరవేర్చి మీ నామ మహిమకై జీవించు అనుగ్రహం ఈ మఠవాసులకు దయచేయండి. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

## కీర్తన 127

గురువు : ప్రభువు ఇల్లు కట్టని యెడల దానిని కట్టు
వారి శ్రమ వ్యర్థమగును.

అందరు : ప్రభువు నగరమును కాపాడని యెడల
కావలి వారు మేల్కొని యుండి లాభము లేదు.

గురువు : వేకువనే నిద్రలేచి, రేయి ప్రొద్దుపోయిన దాక
మేల్కొని యుండి, కష్టపడి పనిచేసి పొట్టకూడు
సంపాదించుకొనుట వ్యర్థము.

అందరు : ప్రభువు తాను ప్రేమించు ప్రజలకు వారు
నిద్రించునపుడును సంపదలొసగును.

గురువు : పిత పుత్ర పవిత్రాత్మలకు స్తుతి కలుగును గాక
అందరు : ఆదిలోవలె అంత్యము వరకు ఆమెన్.

## సువిశేష గీతం

## సువిశేషం - లూకా 7, 24-29

గురువు : సకలమును సృష్టించి పరిపాలిస్తున్న మా దేవా! భవన నిర్మాణానికవసరమైన తెలివి తేటలను మానవులకు అనుగ్రహించిన ప్రభువా! మీ మహిమార్థం మరియు మా ఉపయోగార్థం ప్రారంభించబోయే మఠవాసుల భవన నిర్మాణాన్ని ఆశీర్వదించండి. "ప్రభువు ఇల్లు కట్టని యెడల దానిని కట్టిన వారి శ్రమ వ్యర్థమగును" అనే వాక్యానుసారం మీ మీద ఆధారపడి ప్రారంభించే ఈ నిర్మాణమునకు తోడ్పడండి. ఆటంకాలను తొలగించి సురక్షితంగా భవన నిర్మాణం పూర్తియగునట్లు అనుగ్రహించండి. ఈ నిర్మాణానికి సహాయం చేస్తున్న వారిని, సహకరిస్తున్న వారిని, పని చేయువారిని, సంఘస్థులను, ఈ గ్రామ ప్రజలను దీవించండి. పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున ఈ మూల రాయిని ఆశీర్వదిస్తున్నాము. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును

అందరు : ఆమెన్.

(పునాది రాతిపై పవిత్ర జలమును చల్లి ధూపించుదురు. గురువు పునాది రాతిని నిశ్చయించబడిన స్థలములో ఉంచి సిమెంటు వేయుదురు. అనంతరం పవిత్ర జలమును చల్లి ధూపించుదురు)

గురువు : మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును, + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

# మఠవాసుల భవనాశీర్వాదము

## సూచన

(భవనాశీర్వాద ప్రార్థన జరుగు గదిలో యేసు ప్రభుని స్వరూపం లేక సిలువ స్వరూపం, పరిశుద్ధ గ్రంథం, వెలిగించని క్రొవ్వత్తిని సిద్ధం చేయాలి. భవనాశీర్వాద ప్రార్థన ఇంటి ప్రధాన ద్వారం ముందు ప్రారంభమవుతుంది.)

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : "నీ దేశమును, నీ చుట్టు పక్కాలను, నీ పుట్టింటిని వదిలి నేను చూపు దేశమునకు వెళ్ళుము" అని పితరుడైన అబ్రహామును ఆదేశించిన ప్రభువైన దేవా, మీ పిలుపు విని, సమస్తమును వదిలి మిమ్ము అనుసరించుటకు వచ్చియున్న ఈ మఠవాసులను సమృద్ధిగా ఆశీర్వదించండి. మీ కనికరమును బట్టి వీరి కొరకు మీరు సిద్ధపరిచిన ఈ భవనమును ఆశీర్వదించండి. సకల కీడుల నుండి వీరిని రక్షించండి. నిత్యం పిత, పుత్ర, పవిత్రాత్మ సర్వేశ్వరా.

అందరు : ఆమెన్.

(ఈ క్రింది ప్రార్థన చెప్తూ గురువు ప్రధాన ద్వారమును సిలువ గుర్తు వేస్తూ ఆశీర్వదిస్తారు)

గురువు : పరిశుద్ధ సిలువ గుర్తుతో ముద్రింప బడుతున్న ఈ భవనం పిత, పుత్ర + పవిత్రాత్మ నామమున ఆశీర్వదించబడి పవిత్ర పరచబడుతుంది. సకల విధ దుష్టాత్మల తంత్రముల నుండి ఈ భవనము దీనిలో నివసించు వారు విమోచింపబడి సంరక్షింపబడుదురు గాక. ఇప్పుడును ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

(84 వ కీర్తన పాడుతూ అందరు లోనికి ప్రవేశిస్తారు)

దేవా నీ భవనం ఎంత సుందరం
దానిలో నివసించే వారు ధన్యులు
కన్నులలో దివ్య జ్యోతి వెలుగుచున్నది
చెవులలో నీ దివ్యవాణి మ్రోగుచున్నది
నీవు లేక వేయిదినముల్ గడుపుటకన్న
నీ సన్నిధిలో ఏకదినం ప్రీతిదాయకం
అఖిలలోక నాయకా నీ పాదపీఠం
తిరువరములు నిండియున్న పుణ్యతీర్థం
నిత్యజీవమొసగు క్రొత్త ప్రేమ మందిరం
దేవదూతలు పాడుచున్న శ్రేష్ఠమందిరం

(ఈ క్రింది ప్రార్థనను చెప్తూ గురువు క్రొవ్వత్తిని వెలిగిస్తారు)

గురువు : "లోకమునకు వెలుగును నేనే, నన్ను అనుసరించు వాడు అంధకారమున నడవడు" అని పలికిన ప్రభువు ఈ భవనమునకు ప్రకాశమై, జీవమై, మార్గ దీపమై ఉండును గాక.

అందరు : ఆమెన్.

సకలమునకు ప్రభుదేవా
మేము మిమ్ము స్తుతించెదము
యేసు నాథా వినయముతో
ఆరాధించి పొగడెదము

మా దేహములకు ఉత్థానం
మా ఆత్మలకు నవజీవం
ఒసగే ప్రభువా ధన్యుడవు
ఆరాధించి పొగడెదము

లేక

అందరు : సకలమునకు ప్రభువా, మిమ్ము మేము స్తుతించుచున్నాము. యేసు క్రీస్తువా, మిమ్ము మేము మహిమపరుచుచున్నాము. ఏలయన, మీరు మా శరీరములను జీవముతో లేపువారును, ఆత్మలను రక్షించువారునై యున్నారు.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : నా ప్రభువా, నిజముగా మీరు మా శరీరములను లేపువారును, ఆత్మలను రక్షించు వారును, జీవమును నిత్యము పాలించు వారునై యున్నారు. మీకు నిరంతరము కృతజ్ఞత, ఆరాధన, స్తుతులు చెల్లించుట మా కర్తవ్యము. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్.

పరిచార : గళములెత్తి పాడుదము
కలసి మనము పాడుదము
అనవరతం జీవించు
సర్వేశ్వరుని స్తుతియించెదము

పరిచార : పరిశుద్ధుడైన ప్రభుదేవా
పరిశుద్ధుడైన బలవంతుడా
పరిశుద్ధుడైన అమరుండా
మాపై దయగా నుండండి

పరిచార : సహోదరీ సహోదరులారా ! గళమెత్తి
మీరు సజీవుడైన దేవుని కీర్తించండి.

అందరు : పరిశుద్ధుడైన దేవా, పరిశుద్ధుడైన బలవంతుడా,
పరిశుద్ధుడైన అమరుడా, మాపై దయచూపండి.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : "మీరు నా ఆజ్ఞలను పాటించినచో నా ప్రేమలో నెలకొని ఉందురు" అని పలికిన ప్రభువా, మీ వాక్యమును వినుటకు, దానిని పాటించుటకు మాకు తోడ్పడండి. ద్రాక్ష చెట్టును అంటి పెట్టుకొని ఉన్న కొమ్మలవలె అధికముగా ఫలించుటకు ఈ మఠవాసులను యోగ్యులను చేయండి. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్.

పరిచార : మనమందరము భక్తి శ్రద్ధలతో పవిత్ర
సువిశేషమును ఆలకించుదము.

గురువు : సమాధానము + మీతో నుండునుగాక

అందరు : మీతోను మీ ఆత్మతోను నుండును గాక

## యోహాను 15: 12-20

## వేడుదల

పరిచార : మన మందరము సంతోషముతోను, భక్తి శ్రద్ధలతోను ఈ విధమున ప్రార్థన చేయుదము. "ప్రభువా మా ప్రార్థన ఆలకించండి"

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : కొండపై కట్టబడిన పట్టణం వలె, రాతిపై నిర్మింప బడిన భవనం వలె, మీకు సాక్ష్యమిచుటకు ఈ మఠవాసులను దీవించుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : సువిశేష భాగ్యములైన దీనత, బ్రహ్మచర్యం, విధేయతలను లోపము లేకుండా పాటించుటకు ఈ మఠవాసులను దీవించుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : మీ ప్రియ కుమారుడు తనను తాను రిక్తుని చేసుకున్నట్లు వీరు కూడా లోకాశలకు లోనుకాకుండా నమ్మదగిన తనముతో జీవించుటకు ఈ మఠవాసులను దీవించుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : సమస్తమును తృణీకరించి మిమ్ము వెంబడించుటకు ఈ మఠవాసులకు శక్తినొసగుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : మీ సత్య సువార్తను మాటల ద్వారా మరియు జీవిత సాక్ష్యం ద్వారా ప్రకటించుటకు ఈ మఠవాసులకు శక్తినొసగుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : ఈ భవనమును సందర్శించే మీ మందయగు ప్రజలు మీ ప్రేమను ఓదార్పును కరుణను పొందునట్లు ఈ భవనములో నివసించే మఠవాసులను దీవించుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : క్రీస్తు శ్రీసభకు అధిపతియైన (పేరు) పాపుగారి కొరకు, మా అతిశ్రేష్ఠ పీఠాధిపతులు .... (పేరు) గారి కొరకు, మా పీఠాధిపతులు ....... (పేరు) గారి కొరకు, తదితర పీఠాధిపతుల కొరకు, వారి సహసేవకుల కొరకు మిమ్ము మేము ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి.

పరిచార : పిత, పుత్ర పవిత్రాత్మలకు మనలను
సమర్పించుకొందము.

అందరు : మా దేవుడైన ప్రభువా, మీకు మమ్ము
సమర్పించు కొనుచున్నాము.

గురువు : ప్రేమకలిగిన తండ్రీ ! మీ పిలుపును స్వీకరించి మీకు పరిపూర్ణముగా సమర్పించుకున్న ఈ మఠవాసులను, వీరు నివసించబోయే/ నివసిస్తున్న ఈ భవనమును + ఆశీర్వదించండి. వీరు భూమికి ఉప్పుగా లోకమునకు వెలుగుగా ఉండునట్లు తోడ్పడండి. మానవాళి కోసం బలియైన క్రీస్తు వలే వీరు మీ ప్రజల కోసం జీవితాన్ని బలిగా అర్పించే అనుగ్రహం దయ చేయండి. యుగాంతములో వీరి కాపుదలకు అప్పజెప్పబడిన దైవ ప్రజలతో కలిసి పరలోకములో మిమ్ము స్తుతించు భాగ్యం వీరికి దయచేయండి. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్.

## యేసు నాథుని దివ్య హృదయమునకు ప్రతిష్టించు జపము

గురువు : యేసు నాథుని దివ్య హృదయమా (అందరు కలిసి) ఈ మఠవాసుల భవనమును, దీనిలో నివసించు వారిని మీకు సమర్పించుచున్నాము. ఈ భవనములో మీరే రాజుగా నుండి మా ప్రవర్తనములన్నియు ఆధీనపరుచుకొనండి. మేము చేయు కార్యములను ఆశీర్వదించి, మా సంతోషములను పరిశుద్ధపరచి దు:ఖములో ఓదార్పును దయచేయండి. మాలో ఎవరైనను మిమ్ము నొప్పించిన యెడల మా తప్పులను క్షమించండి. ఈ భవనములో నున్నవారందరిని, ఇక్కడ నుండి దూరముగా నున్నవారందరిని సమృద్ధిగా అనుగ్రహించండి. మరణించిన వీరి సభలోని సభ్యులను నిత్య సౌభాగ్యంలోనికి ప్రవేశింపజేయండి. మీ వద్ద చేరువరకు ఆత్మ సంబంధమును శారీరకమునైన సకల ఆపదల నుండి

మమ్ము రక్షించండి. పరిశుద్ధ మరియ తల్లి విమల హృదయము, మా తండ్రియైన పునీత యోసేపు గారు మా సమర్పణను మీకు అర్పించి జీవిత కాలమంతయు దీని సజీవ స్మరణ మాలో నిలిపి ఉంచుదురు గాక. ఆమెన్.

గురువు : యేసు నాథుని దివ్యహృదయమా

అందరు : మమ్ము అనుగ్రహించండి

గురువు : పరిశుద్ధ మరియ తల్లి విమల హృదయమా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : పునీత యోసేపు గారా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : పునీత మార్గరీతా మరియమ్మా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : మన ప్రభువైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మీ అందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

(గురువు భవనమంతటిని పవిత్ర జలముతో ఆశీర్వదించును)

## సమాపన ప్రార్థన

గురువు : కరుణామయుడైన ప్రభువు మిమ్ములను దీవించును గాక. సువార్తకు సాక్ష్యులుగా జీవించుటకు మీకు తోడ్పడును గాక. సన్యాస జీవితములో మీరు తీసుకున్న వ్రతములు పరిపూర్ణముగా పాటించుటకు మీకు శక్తినొసగును గాక. ఈ భవనమును, దీనిలో నివసించువారిని, వీరికి తోడ్పడుతున్న వారిని, ఈ గ్రామములో నివసిస్తున్న వారందరిని దేవుడు దీవించును గాక. ఈ పవిత్ర కార్యములో పాల్గొన్న వారందరిని దేవుడు దీవించును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లపుడును.

అందరు : ఆమెన్.

# గురు/మఠవాస శిక్షణ భవనాశీర్వాదము

## సూచన

(భవనాశీర్వాద ప్రార్థన జరుగు గదిలో యేసు ప్రభుని స్వరూపం లేక సిలువ స్వరూపం, పరిశుద్ధ గ్రంథం, వెలిగించని క్రొవ్వత్తిని సిద్ధం చేయాలి. భవనాశీర్వాద ప్రార్థన ఇంటి ప్రధాన ద్వారం ముందు ప్రారంభమవుతుంది.)

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

పరిచారి : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : "నీ దేశమును, నీ చుట్టు పక్కాలను, నీ పుట్టింటిని వదిలి నేను చూపు దేశమునకు వెళ్ళుము" అని పితరుడైన అబ్రహామును ఆదేశించిన ప్రభువైన దేవా, మీ పిలుపు విని, సమస్తమును వదిలి మిమ్ము అనుసరించుటకు, గురు/మఠవాస శిక్షణకు వచ్చియున్న గురు విద్యార్థులను/మఠవాస విద్యార్థులను సమృద్ధిగా ఆశీర్వదించండి. నిత్యం పిత, పుత్ర, పవిత్రాత్మ సర్వేశ్వరా.

అందరు : ఆమెన్

(ఈ క్రింది ప్రార్థనను చెప్తూ గురువు ప్రధాన ద్వారమును సిలువ గుర్తు వేస్తూ ఆశీర్వదిస్తారు)

గురువు : పరిశుద్ధ సిలువ గుర్తుతో ముద్రింప బడుతున్న ఈ గురు/మఠవాస విద్యార్థుల శిక్షణా భవనము పిత, పుత్ర + పవిత్రాత్మ నామమున ఆశీర్వదించబడి పవిత్ర పరచబడుతుంది. సకల విధ దుష్టాత్మల తంత్రముల నుండి ఈ భవనము దీనిలో నివసించు వారు విమోచింపబడి సంరక్షింపబడుదురు గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

(84 వ కీర్తన పాడుతూ అందరు లోనికి ప్రవేశిస్తారు)

దేవా నీ భవనం ఎంత సుందరం
దానిలో నివసించం వారు ధన్యులు
కన్నులలో దివ్య జ్యోతి వెలుగుచున్నది
చెవులలో నీ దివ్యవాణి మ్రోగుచున్నది
నీవు లేక వేయిదినముల్ గడుపుటకన్న
నీ సన్నిధిలో ఏకదినం ప్రీతిదాయకం
అఖిలలోక నాయకా నీ పాదపీఠం
తిరువరములు నిండియున్న పుణ్యతీర్థం
నిత్యజీవమొసగు క్రొత్త ప్రేమ మందిరం
దేవదూతలు పాడుచున్న శ్రేష్ఠమందిరం

(ఈ క్రింది ప్రార్థనను చెప్తూ గురువు క్రొవ్వత్తిని వెలిగిస్తారు)

గురువు : “లోకమునకు వెలుగును నేనే నన్ను అనుసరించువాడు అంధకారమున నడవడు” అని పలికిన ప్రభువు ఈ భవనమునకు ప్రకాశమై, జీవమై, మార్గ దీపమై ఉండును గాక.

అందరు : ఆమెన్

సకలమునకు ప్రభుదేవా
మేము మిమ్ము స్తుతించెదము
యేసు నాథా వినయముతో
ఆరాధించి పొగడెదము

మా దేహములకు ఉత్థానం
మా ఆత్మలకు నవజీవం
ఒసగే ప్రభువా ధన్యుడవు
ఆరాధించి పొగడెదము

లేక

అందరు : సకలమునకు ప్రభువా, మిమ్ము మేము స్తుతించు చున్నాము. యేసు క్రీస్తువా, మిమ్ము మేము మహిమ పరుచు చున్నాము. ఏలయన, మీరు మా శరీరములను జీవముతో లేపు వారును, ఆత్మలను రక్షించువారునై యున్నారు.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : నా ప్రభువా, నిజముగా మీరు మా శరీరములను లేపువారును, ఆత్మలను రక్షించు వారును, జీవమును నిత్యము పాలించు వారునై యున్నారు. మీకు నిరంతరము కృతజ్ఞత, ఆరాధన, స్తుతులు చెల్లించుట మా కర్తవ్యము. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

పరిచార : గళములెత్తి పాడుదము
కలసి మనము పాడుదము
అనవరతం జీవించు
సర్వేశ్వరుని స్తుతియించెదము

పరిచార : పరిశుద్ధుడైన ప్రభుదేవా
పరిశుద్ధుడైన బలవంతుడా
పరిశుద్ధుడైన అమరుండా
మాపై దయగా నుండండి

లేక

పరిచార : సహోదరీ సహోదరులారా ! గళమెత్తి
మీరు సజీవుడైన దేవుని కీర్తించండి.

అందరు : పరిశుద్ధుడైన దేవా, పరిశుద్ధుడైన
బలవంతుడా, పరిశుద్ధుడైన అమరుడా,
మాపై దయచూపండి.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో
ఉండును గాక !

గురువు : "మీరు నా ఆజ్ఞలను పాటించినచో నా ప్రేమలో నెలకొని ఉందురు" అని పలికిన ప్రభువా, మీ వాక్యమును వినుటకు, దానిని పాటించుటకు మాకు తోడ్పడండి. ద్రాక్ష చెట్టును అంటి పెట్టుకొని ఉన్న కొమ్మలవలె అధికముగా ఫలించుటకు వీరిని యోగ్యులను చేయండి. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

పరిచార : మనమందరము భక్తి శ్రద్ధలతో పవిత్ర
సువిశేషమును ఆలకించుదము.

గురువు : సమాధానము + మీతో నుండునుగాక

అందరు : మీ తోను మీ అత్మతోను నుండును గాక

## సువిశేషం

## యోహాను 15: 12-20

## వేడుదల

పరిచార : మన మందిరము సంతోషముతోను, భక్తి శ్రద్ధలతోను ఈ విధమున ప్రార్థన చేయుదము. "ప్రభువా మా ప్రార్థన ఆలకించండి"

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : కొండపై కట్టబడిన పట్టణం వలె, రాతిపై నిర్మింపబడిన భవనం వలె, మీకు సాక్ష్యమిచ్చుటకు వీరిని దీవించుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : సువిశేష భాగ్యములను లోపము లేకుండా పాటించి శిక్షణను పూర్తి చేయుటకు వీరిని దీవించుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : మీ ప్రియ కుమారుడు తనను తాను రిక్తుని చేసుకున్నట్లు వీరు కూడా లోకాశలకు లోనుకాకుండా నమ్మదగిన తనముతో శిక్షణను పూర్తి చేయుటకు వీరిని దీవించుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : సమస్తమును తృణీకరించి మిమ్ము వెంబడించుటకు వీరిని శక్తినొసగుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : మీ సత్య సువార్తను మాటల ద్వారా మరియు జీవిత సాక్ష్యం ద్వారా ప్రకటించుటకు వీరిని శక్తినొసగుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : ఈ భవనమును సందర్శించే మీ మందయగు ప్రజలు మీ ప్రేమను ఓదార్పును కరుణను పొందునట్లు ఈ భవనములో నివసించే వారిని దీవించుమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్ధన ఆలకించండి

పరిచార : క్రీస్తు శ్రీసభకు అధిపతియైన (పేరు) పాపుగారి కొరకు, మా అతిశ్రేష్ఠ పీఠాధిపతులు .... (పేరు) గారి కొరకు, మా పీఠాధిపతులు ....... (పేరు) గారి కొరకు, తదితర పీఠాధిపతుల కొరకు, వారి సహసేవకుల కొరకు మిమ్ము మేము ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్ధన ఆలకించండి.

పరిచార : పిత, పుత్ర పవిత్రాత్మలకు మనలను సమర్పించుకొందము.

అందరు : మా దేవుడైన ప్రభువా, మీకు మమ్ము సమర్పించు కొనుచున్నాము.

## యేసు నాథుని దివ్య హృదయమునకు ప్రతిష్ఠించు జపము

గురువు : యేసు నాథుని దివ్య హృదయమా (అందరు కలిసి) ఈ భవనమును, దీనిలో శిక్షణను పొందే వారిని మీకు సమర్పించుచున్నాము. ఈ భవనంలో మీరే రాజుగా నుండి మా ప్రవర్తనములన్నియు ఆధీనపరుచుకొనండి. మేము చేయు కార్యములను ఆశీర్వదించి, మా సంతోషములను పరిశుద్ధ పరచి దు:ఖములో ఓదార్పును దయచేయండి. మాలో ఎవరైనను మిమ్ము నొప్పించిన యెడల మా తప్పులను క్షమించండి. ఈ భవనములో నున్నవారందరిని సమృద్ధిగా అనుగ్రహించండి. మీ వద్ద చేరువరకు ఆత్మ సంబంధమును శారీరకమునైన సకల పదల నుండి మమ్ము రక్షించండి. పరిశుద్ధ మరియ తల్లి విమల హృదయము,

మా తండ్రియైన పునీత యోసేపు గారు మా సమర్పణను మీకు అర్పించి జీవిత కాలమంతయు దీని సజీవ స్మరణ మాలో నిలిపి ఉంచుదురు గాక. ఆమెన్.

గురువు : యేసు నాథుని దివ్యహృదయమా

అందరు : మమ్ము అనుగ్రహించండి

గురువు : పరిశుద్ధ మరియ తల్లి విమల హృదయమా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : పునీత యోసేపు గారా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : పునీత మార్గరీతా మరియమ్మా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : మన ప్రభువైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మీ అందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

(గురువు భవనమంతటిని పవిత్ర జలముతో ఆశీర్వదించును)

## సమాపన ప్రార్థన

గురువు : (సభ్యులవైపు తిరిగి) కరుణామయుడైన ప్రభువు మిమ్ములను దీవించును గాక. సువార్తకు సాక్ష్యులుగా జీవించుటకు మీకు తోడ్పడును గాక. శిక్షణ కాలములో ఉన్న మీకు దేవుడు శక్తినొసగును గాక. శిక్షణను పూర్తి చేయుటకు దేవుడు మిమ్ము దీవించును గాక. ఈ భవనమును, దీనిలో నివసించువారిని, వీరికి తోడ్పడుతున్న వారిని, ఈ గ్రామములో నివసిస్తున్న వారందరిని, సమస్తమును దేవుడు దీవించును గాక. ఈ పవిత్ర కార్యములో పాల్గొన్న వారందరిని దేవుడు ఆశీర్వదించును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

## పాఠశాల నిర్మాణ ప్రారంభం

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ.....

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : మా ప్రభువైన దేవా! మేము నిర్మించబోయే ఈ పాఠశాలను ఆశీర్వదించమని ప్రార్థించుచున్నాము. మీ చిత్తమును నెరవేర్చి మీ నామ మహిమకై జీవించు అనుగ్రహం వీరికి దయచేయండి. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

### కీర్తన 127

గురువు : ప్రభువు ఇల్లు కట్టని యెడల దానిని కట్టు
వారి శ్రమ వ్యర్థమగును.

అందరు : ప్రభువు నగరమును కాపాడని యెడల
కావలి వారు మేల్కొని యుండి లాభము లేదు.

గురువు : వేకువనే నిద్రలేచి, రేయి ప్రొద్దుపోయిన
దాక మేల్కొని యుండి, కష్టపడి పనిచేసి
పొట్టకూడు సంపాదించుకొనుట వ్యర్థము.

అందరు : ప్రభువు తాను ప్రేమించు ప్రజలకు వారు
నిద్రించునపుడును సంపదలొసగును.

గురువు : పిత పుత్ర పవిత్రాత్మలకు స్తుతి కలుగును గాక

అందరు : ఆదిలోవలె అంత్యము వరకు ఆమెన్.

## సువిశేష గీతం

## సువిశేషం

## మత్తయి 16, 13-18

గురువు : సకలమును సృష్టించి పరిపాలిస్తున్న మా దేవా! ఈ పాఠశాల నిర్మాణానికవసరమైన తెలివి తేటలను మానవులకు అనుగ్రహించిన ప్రభువా! ఆటంకాలను తొలగించి సురక్షితంగా ఈ పాఠశాల నిర్మాణం పూర్తియగునట్లు అనుగ్రహించండి. ఈ పాఠశాలపు మూలరాయిని ఆశీర్వదించుమని ప్రార్థిస్తున్నాము. పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున ఈ మూల రాయిని ఆశీర్వదిస్తున్నాము. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును ఆమెన్.


అందరు : ఆమెన్.

(పునాది రాతిపై పవిత్ర జలమును చల్లి ధూపించుదురు. గురువు పునాది రాతిని నిశ్చయించబడిన స్థలములో ఉంచి సిమెంటు వేయుదురు. అనంతరం పవిత్ర జలమును చల్లి ధూపించుదురు)

గురువు : సకలమును సృష్టించి పరిపాలిస్తున్న మా దేవా ! ఈ పాఠశాల నిర్మాణానికవసరమైన తెలివి తేటలను మానవులకు అనుగ్రహించిన ప్రభువా! మీ మహిమార్థం మరియు మా ఉపయోగార్థం ప్రారంభించబోయే ఈ పాఠశాల నిర్మాణాన్ని ఆశీర్వదించండి. "ప్రభువు ఇల్లు కట్టని యెడల దానిని కట్టిన వారి శ్రమ వ్యర్థమగును" అనే వాక్యానుసారం మీ మీద ఆధారపడి ప్రారంభించే ఈ పాఠశాల నిర్మాణమునకు తోడ్పడండి.

ఆటంకాలను తొలగించి సురక్షితంగా పాఠశాల నిర్మాణం పూర్తియగునట్లు అనుగ్రహించండి. ఈ పాఠశాల నిర్మాణానికి సహాయం చేస్తున్న వారిని, సహకరిస్తున్న వారిని, పని చేయువారిని, దీవించండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.



# పాఠశాల భవనాశీర్వాదము

(ఆశీర్వాద ప్రార్థన జరుగు గదిలో యేసు ప్రభుని స్వరూపం లేక సిలువ స్వరూపం, పరిశుద్ధ గ్రంథం, వెలిగించని క్రొవ్వత్తిని సిద్ధం చేయాలి. ఆశీర్వాద ప్రార్థన భవన ప్రధాన ద్వారం ముందు ప్రారంభమవుతుంది.)

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : ప్రభువైన దేవా, మీ కనికరమును బట్టి మా కొరకు మీరు అనుగ్రహించిన ఈ (నూతన) పాఠశాలను ఆశీర్వదించండి. సకల కీడుల నుండి ఈ పాఠశాలను రక్షించండి. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్.

(ఈ క్రింది ప్రార్థన చెప్తూ గురువు ప్రధాన ద్వారమును సిలువ గుర్తు వేస్తూ ఆశీర్వదిస్తారు)

గురువు : పరిశుద్ధ సిలువ గుర్తుతో ముద్రింప బడుతున్న ఈ (నూతన) పాఠశాల భవనము పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున ఆశీర్వదించబడి పవిత్రపరచబడుతుంది. సకల విధ దుష్టాత్మల తంత్రముల నుండి ఈ భవనము, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు విమోచింపబడి సంరక్షింపబడుదురు గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

(84 వ కీర్తన పాడుతూ అందరు లోనికి ప్రవేశిస్తారు)

దేవా నీ భవనం ఎంత సుందరం
దానిలో నివసించే వారు ధన్యులు
కన్నులలో దివ్య జ్యోతి వెలుగుచున్నది
చెవులలో నీ దివ్యవాణి మ్రోగుచున్నది
నీవు లేక వేయిదినముల్ గడుపుటకన్న
నీ సన్నిధిలో ఏకదినం ప్రీతిదాయకం
అఖిలలోక నాయకా నీ పాదపీఠం
తిరువరములు నిండియున్న పుణ్యతీర్థం
నిత్యజీవమొసగు క్రొత్త ప్రేమ మందిరం
దేవదూతలు పాడుచున్న శ్రేష్ఠమందిరం

(ఈ క్రింది ప్రార్థన చెప్తూ గురువు క్రొవ్వత్తిని వెలిగిస్తారు)

గురువు : "లోకమునకు వెలుగును నేనే, నన్ను అనుసరించు వాడు అంధకారమున నడవడు" అని పలికిన ప్రభువు ఈ పాఠశాలకు ప్రకాశమై, జీవమై, మార్గ దీపమై ఉండును గాక.

అందరు : ఆమెన్.

సకలమునకు ప్రభుదేవా
మేము మిమ్ము స్తుతించెదము
యేసు నాథా వినయముతో
ఆరాధించి పొగడెదము
మా దేహములకు ఉత్థానం
మా ఆత్మలకు నవజీవం
ఒసగే ప్రభువా ధన్యుడవు
ఆరాధించి పొగడెదము

లేక

అందరు : సకలమునకు ప్రభువా, మిమ్ము మేము స్తుతించుచున్నాము. యేసు క్రీస్తువా, మిమ్ము మేము మహిమ పరుచుచున్నాము. ఏలయన, మీరు మా శరీరములను జీవముతో లేపువారును, ఆత్మలను రక్షించువారునై యున్నారు.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : నా ప్రభువా, నిజముగా మీరు మా శరీరములను లేపువారును, ఆత్మలను రక్షించు వారును, జీవమును నిత్యము పాలించు వారునై యున్నారు. మీకు నిరంతరము కృతజ్ఞత, ఆరాధన, స్తుతులు చెల్లించుట మా కర్తవ్యము. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

పరిచార : గళములెత్తి పాడుదము
కలసి మనము పాడుదము
అనవరతం జీవించు
సర్వేశ్వరుని స్తుతియించెదము

పరిచార : పరిశుద్ధుడైన ప్రభుదేవా
పరిశుద్ధుడైన బలవంతుడా
పరిశుద్ధుడైన అమరుండా
మాపై దయగా నుండండి

లేక

పరిచార : సహోదరీ సహోదరులారా ! గళమెత్తి మీరు
సజీవుడైన దేవుని కీర్తించండి.

అందరు : పరిశుద్ధుడైన దేవా, పరిశుద్ధుడైన బలవంతుడా,
పరిశుద్ధుడైన అమరుడా, మాపై దయచూపండి.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : మా ప్రభువైన దేవా, జీవదాయకమును, దైవీకమునైన మీ దివ్య సందేశము నాలకించి గ్రహించుటకు, మా బుద్ధిని ప్రకాశింప జేయండి. ఆత్మ శరీరములకవసరమగు ప్రేమ, ఆశాభావము, రక్షణ మాలో ఫలించుటకును, నిరంతరము మేము మిమ్ము స్తుతించుటకును, మీ కారుణ్యానుగ్రహములచే మాకు తోడ్పడండి. సదా పిత, పుత్ర, పవిత్రాత్మ సర్వేశ్వరా.

అందరు : ఆమెన్

పరిచార : మనమందరము భక్తి శ్రద్ధలతో పవిత్ర సువిశేషమును ఆలకించుదము.

గురువు : సమాధానము + మీతో నుండునుగాక

అందరు : మీ తోను మీ అత్మతోను ఉండును గాక

## లూకా 2: 41-52

## వేడుదల

పరిచార : మనమందరము సంతోషముతోను, భక్తి శ్రద్ధలతోను ఈ విధమున ప్రార్థన చేయుదము "ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : విద్యార్థులను, ఉపాధ్యాయులందరిని జ్ఞానముతో దీవించుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : విద్యార్థుల తల్లిదండ్రులను సమృద్ధిగా దీవించుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : విద్యార్థులు, ఉపాధ్యాయులు ఐక్యమత్యంతో జీవించునట్లు దీవించుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : ఈ పాఠశాలలో పని చేయు బోధనేతర సిబ్బందిని దీవించుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా ! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : ఈ పాఠశాలకు సహాయాన్ని అందిస్తున్న వారిని, ఉపకారులను, యాజమాన్యాన్ని దీవించుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా ! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : పిత, పుత్ర పవిత్రాత్మలకు మనలను సమర్పించుకొందము.

అందరు : మా దేవుడైన ప్రభువా, మీకు మమ్ము సమర్పించు కొనుచున్నాము.

## యేసు నాథుని దివ్య హృదయమునకు ప్రతిష్ఠించు జపము

గురువు : యేసు నాథుని దివ్య హృదయమా (అందరు కలిసి) ఈ పాఠశాలను, ఉపాధ్యాయులను, విద్యార్థులను మీకు సమర్పించుచున్నాము. ఈ పాఠశాలలో మీరే రాజుగా నుండి మా ప్రవర్తనములన్నియు ఆధీన పరుచుకొనండి. మేము చేయు కార్యములను ఆశీర్వదించి, మా సంతోషములను పరిశుద్ధ పరచి దు:ఖములో ఓదార్పును దయచేయండి. మాలో ఎవరైనను మిమ్ము నొప్పించిన యెడల మా తప్పులను క్షమించండి. ఈ పాఠశాలలో నున్నవారందరిని సమృద్ధిగా అనుగ్రహించండి. మీ వద్ద చేరువరకు ఆత్మ సంబంధమును శారీరకమునైన సకల పదల నుండి మమ్ము రక్షించండి. పరిశుద్ధ మరియ తల్లి విమల హృదయము, మా తండ్రియైన పునీత యోసేపు గారు మా సమర్పణను మీకు అర్పించి జీవిత కాలమంతయు దీని సజీవ స్మరణ మాలో నిలిపి ఉంచుదురు గాక. ఆమెన్.

గురువు : యేసు నాథుని దివ్యహృదయమా

అందరు : మమ్ము అనుగ్రహించండి

గురువు : పరిశుద్ధ మరియ తల్లి విమల హృదయమా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : పునీత యోసేపు గారా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : పునీత మార్గరీతా మరియమ్మా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : ఐగుప్తు దేశంలో బానిసలుగా ఉన్న యిస్రాయేలు ప్రజలను, వారి కుటుంబాలను కీడుల నుండి రక్షించిన దేవా ! ఈ పాఠశాలను, విద్యార్థులను, ఉపాధ్యాయులను, ఇక్కడ పనిచేయువారందరిని ఆశీర్వదించండి. ఈ పాఠశాలకు తండ్రియైన మీరు మీ ప్రేమతో వీరిని సకల కీడుల నుండి రక్షించండి. విద్యార్థులకు జ్ఞానమును ప్రసాదించండి. ఉన్నతమైన స్థానమునకు వీరిని లేవనెత్తండి. ఈ పాఠశాలను సమృద్ధిగా దీవించండి. మన ప్రభువైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మీ అందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.


అందరు : ఆమెన్.

(గురువు పాఠశాల భవనమంతటిని పవిత్ర జలముతో ఆశీర్వదించును)

## సమాపన ప్రార్థన

గురువు : (సభ్యులవైపు తిరిగి) కరుణామయుడైన ప్రభువు మిమ్ములను దీవించునుగాక. విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను, ఉద్యోగులను, ఈ పాఠశాలలో పని చేయు వారందరిని, పాఠశాలకు తోడ్పడుతున్న వారిని, సమస్తమును దేవుడు దీవించును గాక. పరిశుద్ధ మరియతల్లి ప్రార్థనలు వీరికి తోడై ఉండును గాక. ఈ పవిత్ర కార్యములో పాల్గొన్న వారందరిని దేవుడు ఆశీర్వదించును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లపుడును.

అందరు : ఆమెన్.



## వ్యాపార భవన ప్రారంభం

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ...

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : మా ప్రభువైన దేవా ! నూతనముగా నిర్మించబోయే ఈ వ్యాపార భవనమును ఆశీర్వదించమని ప్రార్థించుచున్నాము. మీ చిత్తమును నెరవేర్చి మీ నామ మహిమకై జీవించు అనుగ్రహం వీరికి దయ చేయండి. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

### కీర్తన 127

గురువు : ప్రభువు ఇల్లు కట్టని యెడల దానిని కట్టు
వారి శ్రమ వ్యర్థమగును.

అందరు : ప్రభువు నగరమును కాపాడని యెడల
కావలి వారు మేల్కొని యుండి లాభము లేదు.

గురువు : వేకువనే నిద్రలేచి, రేయి ప్రొద్దుపోయిన
దాక మేల్కొని యుండి, కష్టపడి పనిచేసి
పొట్టకూడుసంపాదించుకొనుట వ్యర్థము.

అందరు : ప్రభువు తాను ప్రేమించు ప్రజలకు వారు
నిద్రించునపుడును సంపదలొసగును.

గురువు : పిత పుత్ర పవిత్రాత్మలకు స్తుతి కలుగును గాక

అందరు : ఆదిలోవలె అంత్యము వరకు ఆమెన్.

## సువిశేష గీతం

## సువిశేషం

## లూకా 7, 24-29

గురువు : సకలమును సృష్టించి పరిపాలిస్తున్న మా దేవా ! భవన నిర్మాణానికవసరమైన తెలివి తేటలను మానవులకు అనుగ్రహించిన ప్రభువా! మీ మహిమార్థం మరియు మా ఉపయోగార్థం ప్రారంభించబోయే ఈ వ్యాపార భవన నిర్మాణాన్ని ఆశీర్వదించండి. "ప్రభువు ఇల్లు కట్టని యెడల దానిని కట్టిన వారి శ్రమ వ్యర్థమగును" అనే వాక్యానుసారం మీ మీద ఆధారపడి ప్రారంభించే ఈ నిర్మాణమునకు తోడ్పడండి. ఆటంకాలను తొలగించి సురక్షితంగా భవన నిర్మాణం పూర్తియగునట్లు అనుగ్రహించండి. ఈ నిర్మాణానికి సహాయం చేస్తున్న వారిని, పని చేయువారిని దీవించండి. ప్రభువా! ఈ భవనపు మూల రాయిని ఆశీర్వదించుమని ప్రార్థిస్తున్నాము. పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున.

అందరు : ఆమెన్.

(పునాది రాతిపై పవిత్ర జలమును చల్లి ధూపించుదురు. గురువు పునాది రాతిని నిశ్చయించబడిన స్థలములో ఉంచి సిమెంటు వేయుదురు. అనంతరం పవిత్ర జలమును చల్లి ధూపించుదురు)

గురువు : మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును, + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

## వ్యాపార భవనాశీర్వాదము

### సూచన

(భవనాశీర్వాద ప్రార్థన జరుగు గదిలో యేసు ప్రభుని స్వరూపం లేక సిలువ స్వరూపం, పరిశుద్ధ గ్రంథం, వెలిగించని క్రొవ్వత్తిని సిద్ధం చేయాలి. భవనాశీర్వాద ప్రార్థన భవన ప్రధాన ద్వారం ముందు ప్రారంభమవుతుంది.)

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : ప్రేమమయుడైన తండ్రి, ఈ వ్యాపార భవనమును మీకు సమర్పిస్తున్నాము. దీనిని ఆశీర్వదించండి. ఆధ్యాత్మికమును శారీరకమునైన సకల కీడుల నుండి ఈ భవనములో పని చేయువారిని సంరక్షించండి. నిత్యం పిత, పుత్ర, పవిత్రాత్మ సర్వేశ్వరా.

అందరు : ఆమెన్

(ఈ క్రింది ప్రార్థన చెప్తూ గురువు ప్రధాన ద్వారమును సిలువ గుర్తు వేస్తూ ఆశీర్వదిస్తారు)

గురువు : పరిశుద్ధ సిలువ గుర్తుతో ముద్రింపబడుతున్న ఈ భవనం పిత, పుత్ర + పవిత్రాత్మ నామమున ఆశీర్వదించబడి పవిత్ర పరచబడుతుంది. సకల విధ దుష్టాత్మల తంత్రముల నుండి ఈ భవనము, దీనిలో పనిచేయు వారు విమోచింపబడి సంరక్షింపబడుదురు గాక. ఇప్పుడును ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

(84 వ కీర్తన పాడుతూ అందరు లోనికి ప్రవేశిస్తారు)

దేవా నీ భవనం ఎంత సుందరం
దానిలో నివసించే వారు ధన్యులు
కన్నులలో దివ్య జ్యోతి వెలుగుచున్నది
చెవులలో నీ దివ్యవాణి మ్రోగుచున్నది
నీవు లేక వేయిదినముల్ గడుపుటకన్న
నీ సన్నిధిలో ఏకదినం ప్రీతిదాయకం
అఖిలలోక నాయకా నీ పాదపీఠం
తిరువరములు నిండియున్న పుణ్యతీర్థం
నిత్యజీవమొసగు క్రొత్త ప్రేమ మందిరం
దేవదూతలు పాడుచున్న శ్రేష్ఠమందిరం

(ఈ క్రింది ప్రార్థన చెప్తూ గురువు క్రొవ్వత్తిని వెలిగిస్తారు)

గురువు : "లోకమునకు వెలుగును నేనే, నన్ను అనుసరించు వాడు అంధకారమున నడవడు" అని పలికిన ప్రభువు ఈ భవనమునకు ప్రకాశమై, జీవమై, మార్గ దీపమై ఉండును గాక.

అందరు : ఆమెన్

సకలమునకు ప్రభుదేవా
మేము మిమ్ము స్తుతించెదము
యేసు నాథా వినయముతో
ఆరాధించి పొగడెదము

మా దేహములకు ఉత్థానం
మా ఆత్మలకు నవజీవం
ఒసగే ప్రభువా ధన్యుడవు
ఆరాధించి పొగడెదము

లేక

అందరు : సకలమునకు ప్రభువా, మిమ్ము మేము స్తుతించుచున్నాము. యేసు క్రీస్తువా, మిమ్ము మేము మహిమ పరుచుచున్నాము. ఏలయన, మీరు మా శరీరములను జీవముతో లేపువారును, ఆత్మలను రక్షించువారునై యున్నారు.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : నా ప్రభువా, నిజముగా మీరు మా శరీరములను లేపువారును, ఆత్మలను రక్షించు వారును, జీవమును నిత్యము పాలించు వారునై యున్నారు. మీకు నిరంతరము కృతజ్ఞత, ఆరాధన, స్తుతులు చెల్లించుట మా కర్తవ్యము. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

పరిచార : గళములెత్తి పాడుదము
కలసి మనము పాడుదము
అనవరతం జీవించు
సర్వేశ్వరుని స్తుతియించెదము

పరిచార : పరిశుద్ధుడైన ప్రభుదేవా
పరిశుద్ధుడైన బలవంతుడా
పరిశుద్ధుడైన అమరుండా
మాపై దయగా నుండండి

లేక

పరిచార : సహోదరీ సహోదరులారా ! గళమెత్తి మీరు
సజీవుడైన దేవుని కీర్తించండి.

అందరు : పరిశుద్ధుడైన దేవా, పరిశుద్ధుడైన బలవంతుడా, పరిశుద్ధుడైన అమరుడా, మాపై దయచూపండి.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : మా ప్రభువైన దేవా, జీవదాయకమును, దైవికమునైన మీ దివ్య సందేశమునాలకించి గ్రహించుటకు, మా బుద్ధిని ప్రకాశింపజేయండి. ఆత్మ శరీరముల కవసరమగు ప్రేమ, ఆశాభావము, రక్షణ మాలో ఫలించుటకును, నిరంతరము మేము మిమ్ము స్తుతించుటకును, మీ కారుణ్యానుగ్రహములచే మాకు తోడ్పడండి. సదా పిత, పుత్ర, పవిత్రాత్మ సర్వేశ్వరా.

అందరు : ఆమెన్

పరిచార : మనమందరము భక్తి శ్రద్ధలతో పవిత్ర సువిశేషమును ఆలకించుదము.

గురువు : సమాధానము + మీతో నుండునుగాక

అందరు : మీ తోను మీ అత్మతోను ఉండును గాక

## లూకా 16: 10-13

## వేడుదల

పరిచార : మనమందరము సంతోషముతోను, భక్తి శ్రద్ధలతోను ఈ విధమున ప్రార్థన చేయుదము "ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి"

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : చెమటోర్చి పని చేయటం ద్వారా మరియు ప్రార్థనా జీవితం ద్వారా యథార్థ క్రైస్తవ జీవితం జీవిస్తూ మీ నామమునకు మహిమను కలిగింప వీరిని ఆశీర్వదించుమని మిమ్ము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : ఆర్థిక పరమైన ఇబ్బందులను తొలగించి ఆర్థిక సమృద్ధిని ఒసగి వీరిని దీవించుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : ఈ భవనములో పనిచేయు వారికి మంచి ఆరోగ్యమును దయచేయుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : వీరు ఐశ్వర్యములోను, పేదరికములోను సంతోష సమాధానాలతో ఒకే విధముగా మిమ్ము ప్రేమింప వీరిని ఆశీర్వదించుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : క్రీస్తు శ్రీసభకు అధిపతియైన (పేరు) పాపుగారి కొరకు మా అతిశ్రేష్ఠ పీఠాధిపతులు .... (పేరు) గారి కొరకు, మా పీఠాధిపతులు .... (పేరు) గారి కొరకు తదితర పీఠాధిపతుల కొరకు, వారి సహసేవకుల కొరకు మిమ్ము మేము ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి.

పరిచార : పిత, పుత్ర పవిత్రాత్మలకు మనలను సమర్పించు కొందము.

అందరు : మా దేవుడైన ప్రభువా, మీకు మమ్ము సమర్పించు కొనుచున్నాము.

గురువు : ఐగుప్తు దేశంలో బానిసలుగా ఉన్న యిస్రాయేలు ప్రజలను, వారి కుటుంబాలను కీడుల రక్షించిన దేవా ! (నూతనముగా ప్రారంభించబడుతున్న) ఈ వ్యాపార భవనమును + ఆశీర్వదించండి. సంతోషములోను, దు:ఖములోను, సంపదలోను, పేదరికములోను మీ చిత్తమును నెరవేర్చుటకు వీరికి శక్తిని దయచేయండి. వీరు చేస్తున్న ప్రతి కార్యములోనూ వీరికి తోడుగా ఉండి సఫలతను దయచేయండి. ఆర్థిక ఇబ్బందులను తొలగించండి. వ్యాపారములో అభివృద్ధిని కలిగించండి. మీ కృపతో వీరందరిని నింపండి. సదా పిత, పుత్ర, పవిత్రాత్మ సర్వేశ్వరా.

అందరు : ఆమెన్

## యేసు నాథుని దివ్య హృదయమునకు ప్రతిష్ఠించు జపము

గురువు : యేసు నాథుని దివ్య హృదయమా (అందరు కలిసి) ఈ భవనమును, దీనిలో పనిచేయు వారిని మీకు సమర్పించుచున్నాము. ఈ భవనములో మీరే రాజుగా నుండి మా ప్రవర్తనములన్నియు ఆధీనపరుచుకొనండి. మేము చేయు కార్యములను ఆశీర్వదించి, మా సంతోషములను పరిశుద్ధ పరచి దు:ఖములో ఓదార్పును దయచేయండి. మాలో ఎవరైనను మిమ్ము నొప్పించిన యెడల మా తప్పులను క్షమించండి. ఈ భవనములో పనిచేయు వారందరిని అనుగ్రహించండి. మీ వద్ద చేరువరకు ఆత్మ సంబంధమును శారీరకమునైన సకల ఆపదల నుండి మమ్ము రక్షించండి. పరిశుద్ధ మరియ తల్లి విమల హృదయము, మా తండ్రియైన పునీత యోసేపు గారు మా సమర్పణను మీకు అర్పించి జీవిత కాలమంతయు దీని సజీవ స్మరణ మాలో నిలిపి ఉంచుదురు గాక. ఆమెన్□

గురువు : యేసు నాథుని దివ్యహృదయమా

అందరు : మమ్ము అనుగ్రహించండి

గురువు : పరిశుద్ధ మరియ తల్లి యొక్క విమల హృదయమా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : పునీత యోసేపు గారా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : పునీత మార్గరీతా మరియమ్మా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : మన ప్రభువైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మీ అందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

(గురువు భవనమంతటిని పవిత్ర జలముతో ఆశీర్వదించును)

## సమాపన ప్రార్థన

గురువు : (ప్రజలవైపు తిరిగి) కరుణామయుడైన ప్రభువు మిమ్ములను దీవించునుగాక. ఈ వ్యాపార భవనమును, దీనిలో పనిచేయు వారిని, వీరికి తోడ్పడుతున్న వారిని, సమస్తమును దేవుడు దీవించును గాక. ఈ పవిత్ర కార్యములో పాల్గొన్న వారందరిని దేవుడు ఆశీర్వదించును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లపుడును.

అందరు : ఆమెన్

# ఆసుపత్రి ఆశీర్వాదం

(ఆశీర్వాద ప్రార్థన జరుగు గదిలో యేసు ప్రభుని స్వరూపం లేక సిలువ స్వరూపం, పరిశుద్ధ గ్రంథం, వెలిగించని క్రొవ్వత్తిని సిద్ధం చేయాలి. ఆశీర్వాద ప్రార్థన భవన ప్రధాన ద్వారం ముందు ప్రారంభమవుతుంది.)

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : ప్రభువా, మీ కనికరమును బట్టి ఈ ఆసుపత్రిని, రోగులను, ఇక్కడ పని చేయువారందరిని ఆశీర్వదించండి. సకల కీడుల నుండి వీరిని రక్షించండి. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్.

(ఈ క్రింది ప్రార్థనను చెప్తూ గురువు ప్రధాన ద్వారమును సిలువ గుర్తు వేస్తూ ఆశీర్వదిస్తారు)

గురువు : పరిశుద్ధ సిలువ గుర్తుతో ముద్రింపబడుతున్న ఆసుపత్రి పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున ఆశీర్వదించబడి పవిత్ర పరచబడుతుంది. సకల విధ దుష్టాత్మల తంత్రముల నుండి రోగులు మరియు ఇక్కడ సేవ చేయువారందరు విమోచింపబడి సంరక్షింపబడుదురు గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

(ఈ క్రింది ప్రార్థనను చెప్తూ గురువు క్రొవ్వత్తిని వెలిగిస్తారు)

గురువు : "లోకమునకు వెలుగును నేనే నన్ను అనుసరించువాడు అంధకారమున నడవడు" అని పలికిన ప్రభువు ఈ ఆసుపత్రికి ప్రకాశమై, జీవమై, మార్గ దీపమై ఉండును గాక.

అందరు : ఆమెన్ .

సకలమునకు ప్రభుదేవా
మేము మిమ్ము స్తుతించెదము
యేసు నాథా వినయముతో
ఆరాధించి పొగడెదము

మా దేహములకు ఉత్థానం
మా ఆత్మలకు నవజీవం
ఒసగే ప్రభువా ధన్యుడవు
ఆరాధించి పొగడెదము

లేక

అందరు : సకలమునకు ప్రభువా, మిమ్ము మేము స్తుతించు చున్నాము. యేసు క్రీస్తువా, మిమ్ము మేము మహిమ పరుచు చున్నాము. ఏలయన, మీరు మా శరీరములను జీవముతో లేపు వారును, ఆత్మలను రక్షించువారునై యున్నారు.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : నా ప్రభువా, నిజముగా మీరు మా శరీరములను లేపువారును, ఆత్మలను రక్షించు వారును, జీవమును నిత్యము పాలించు వారునై యున్నారు. మీకు నిరంతరము కృతజ్ఞత, ఆరాధన, స్తుతులు చెల్లించుట మా కర్తవ్యము. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

పరిచార : గళములెత్తి పాడుదము
కలసి మనము పాడుదము
అనవరతం జీవించు
సర్వేశ్వరుని స్తుతియించెదము

పరిచార : పరిశుద్ధుడైన ప్రభుదేవా
పరిశుద్ధుడైన బలవంతుడా
పరిశుద్ధుడైన అమరుండా
మాపై దయగా నుండండి

లేక

పరిచార : సహోదరీ సహోదరులారా ! గళమెత్తి
మీరు సజీవుడైన దేవుని కీర్తించండి.

అందరు : పరిశుద్ధుడైన దేవా, పరిశుద్ధుడైన బలవంతుడా,
పరిశుద్ధుడైన అమరుడా, మాపై దయచూపండి.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : మా ప్రభువైన దేవా, జీవదాయకమును, దైవీకమునైన మీ దివ్య సందేశము నాలకించి గ్రహించుటకు, మా బుద్ధిని ప్రకాశింప జేయండి. ఆత్మ శరీరములకవసరమగు ప్రేమ, ఆశాభావము, రక్షణ మాలో ఫలించుటకును, నిరంతరము మేము మిమ్ము స్తుతించుటకును, మీ కారుణ్యానుగ్రహములచే మాకు తోడ్పడండి. సదా పిత, పుత్ర, పవిత్రాత్మ సర్వేశ్వరా.

అందరు : ఆమెన్

పరిచార : మనమందరము భక్తి శ్రద్ధలతో పవిత్ర
సువిశేషమును ఆలకించుదము.

గురువు : సమాధానము + మీతో నుండునుగాక

అందరు : మీ తోను మీ అత్మతోను నుండును గాక

గురువు : పునీత లూకా గారు ప్రకటించిన మన
ప్రభువైన యేసు క్రీస్తు పవిత్ర సువిశేషము.

**లూకా 4: 38-40**

అందరు : మన ప్రభువైన క్రీస్తునకు స్తుతి స్తోత్రములు

**వేడుదల**

పరిచార : మనమందరము భక్తి శ్రద్ధలతో ఈ విధమున ప్రార్థన చేయుదము "ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : ఈ ఆసుపత్రిలో అనారోగ్యముతో బాధపడుతున్న వారికి సంపూర్ణ ఆరోగ్యము దయచేయుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : రోగులకు చికిత్సను అందిస్తున్న వైద్యులను దీవించుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : ఈ ఆసుపత్రిలో పని చేయువారందరిని దీవించుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : రోగుల కుటుంబ సభ్యులకు ఓదార్పును, ధైర్యమును దయచేయుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : ఆర్థికపరమైన ఇబ్బందులు కలుగకుండా దీవించుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా ! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : ఈ ఆసుపత్రికి సహాయాన్ని అందిస్తున్న వారిని, ఉపకారులను, యాజమాన్యాన్ని దీవించుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా ! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : రోగులకు చేయు సేవ దేవునికి చేయు సేవ అని ఈ ఆసుపత్రిలో పని చేయువారందరు గ్రహించునట్లు దీవించుమని మిమ్ము మేము ప్రార్థిస్తున్నాము.

అందరు : ప్రభువా ! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : పిత, పుత్ర పవిత్రాత్మకు మనలను సమర్పించుకొందము.

అందరు : మా దేవుడైన ప్రభువా, మీకు మమ్ము సమర్పించు కొనుచున్నాము.

## యేసు నాథుని దివ్య హృదయమునకు ప్రతిష్టించు జపము

గురువు : యేసు నాథుని దివ్య హృదయమా (అందరు కలిసి) ఈ ఆసుపత్రిని, రోగులను, ఇక్కడ పని చేయువారందరిని మీకు సమర్పించు చున్నాము. ఈ ఆసుపత్రికి మీరే రాజుగా నుండి మా ప్రవర్తనములన్నియు ఆధీన పరుచుకొనండి. మేము చేయు కార్యములను ఆశీర్వదించి, మా సంతోషములను పరిశుద్ధ పరచి దు:ఖములో ఓదార్పును దయచేయండి. మాలో ఎవరైనను మిమ్ము నొప్పించిన యెడల మా తప్పులను క్షమించండి. ఈ ఆసుపత్రిలో పనిచేయువారందరిని సమృద్ధిగా అనుగ్రహించండి. మీ వద్ద చేరువరకు ఆత్మ సంబంధమును శారీరకమునైన సకల ఆపదల నుండి మమ్ము రక్షించండి. పరిశుద్ధ మరియ తల్లి విమల హృదయము, మా తండ్రియైన పునీత యోసేపు గారు మా సమర్పణను మీకు అర్పించి జీవిత కాలమంతయు దీని సజీవ స్మరణ మాలో నిలిపి ఉంచుదురు గాక. ఆమెన్.

గురువు : యేసు నాథుని దివ్యహృదయమా
అందరు : మమ్ము అనుగ్రహించండి
గురువు : పరిశుద్ధ మరియ తల్లి యొక్క విమల హృదయమా
అందరు : మా కొరకు ప్రార్థించండి
గురువు : పునీత యోసేపు గారా
అందరు : మా కొరకు ప్రార్థించండి
గురువు : పునీత మార్గరీతా మరియమ్మా
అందరు : మా కొరకు ప్రార్థించండి
గురువు : బాధలలో ఉన్నవారికి ఓదార్పును, వ్యాధి గ్రస్తులకు స్వస్థతను దయచేసిన ప్రభువా ! ఈ ఆసుపత్రిని, రోగులను, వైద్యులను, నర్సులను, సహాయం అందించేవారిని, ఇక్కడ పని చేయువారందరిని ఆశీర్వదించండి. ఈ ఆసుపత్రికి తండ్రియైన మీరు, మీ ప్రేమతో అందరిని సకల కీడుల నుండి రక్షించండి. "అతడు పొందిన దెబ్బల ద్వారా మనకు ఆరోగ్యము చేకూరెను" అన్న వాక్యమును ఆధారముగా చేసికొని మీ సన్నిధిలో మొరపెడుతున్నాము. రోగులను మీకు సమర్పించి ప్రార్థిస్తున్నాము. మా కన్నీటి మొరను ఆలకించండి. రోగులను స్వస్థపరచండి. రోగులకు చికిత్సనందిస్తున్న వైద్యులను, వారికి సహాయం చేస్తున్న వారిని దీవించండి. నిరుపేదల చికిత్స కొరకు మరియు మీ మహిమార్థమై నడుపబడుతున్న ఈ ఆసుపత్రిని దీవించండి. మన ప్రభువైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మీ అందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును
+ ఎల్లప్పుడును.
అందరు : ఆమెన్.

(గురువు ఆసుపత్రి అంతటిని పవిత్ర జలముతో ఆశీర్వదించును)

## కార్యాలయ భవనాశీర్వాదము

సూచన : ఆశీర్వాద ప్రార్థన జరుగు గదిలో యేసు ప్రభుని స్వరూపం లేక సిలువ స్వరూపం, పరిశుద్ధ గ్రంథం, వెలిగించని క్రొవ్వత్తిని సిద్ధం చేయాలి. ఆశీర్వాద ప్రార్థన భవన ప్రధాన ద్వారం ముందు ప్రారంభమవుతుంది.

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

పరిచార : ప్రార్థించుదుము సమాధానము మనతో ఉండును గాక.

గురువు : మీ కనికరమును బట్టి మా అవసరముల కొరకు మీరు సిద్ధపరిచిన ఈ కార్యాలయమును ఆశీర్వదించండి. సకల కీడుల నుండి ఈ కార్యాలయములో పని చేయువారిని రక్షించండి. నిత్యం పిత, పుత్ర, పవిత్రాత్మ సర్వేశ్వరా.

అందరు : ఆమెన్.

(ఈ క్రింది ప్రార్థనను చెప్తూ గురువు ప్రధాన ద్వారమును సిలువ గుర్తు వేస్తూ ఆశీర్వదిస్తారు)

గురువు : పరిశుద్ధ సిలువ గుర్తుతో ముద్రింపబడుతున్న ఈ కార్యాలయము పిత, పుత్ర + పవిత్రాత్మ నామమున ఆశీర్వదించబడి పవిత్ర పరచబడుతుంది. సకల విధ దుష్టాత్మల తంత్రముల నుండి ఈ కార్యాలయము, దీనిలో పనిచేయు వారు సంరక్షింపబడుదురు గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

(84 వ కీర్తన పాడుతూ అందరు లోనికి ప్రవేశిస్తారు)

దేవా నీ భవనం ఎంత సుందరం
దానిలో నివసించం వారు ధన్యులు

1. కన్నులలో దివ్య జ్యోతి వెలుగుచున్నది
చెవులలో నీ దివ్యవాణి మ్రోగుచున్నది
నీవు లేక వేయిదినముల్ గడుపుటకన్న
నీ సన్నిధిలో ఏకదినం ప్రీతిదాయకం

2. అఖిలలోక నాయకా నీ పాదపీఠం
తిరువరములు నిండియున్న పుణ్యతీర్థం
నిత్యజీవమొసగు క్రొత్త ప్రేమ మందిరం
దేవదూతలు పాడుచున్న శ్రేష్ఠమందిరం

(ఈక్రింది ప్రార్థనను చెప్తూ గురువు క్రొవ్వత్తిని వెలిగిస్తారు)

గురువు : "లోకమునకు వెలుగును నేనే నన్ను అనుసరించువాడు అంధకారమున నడవడు" అని పలికిన ప్రభువు ఈ కార్యాలయమునకు ప్రకాశమై, జీవమై, మార్గ దీపమై ఉండును గాక.

అందరు : ఆమెన్

సకలమునకు ప్రభుదేవా
మేము మిమ్ము స్తుతించెదము
యేసు నాథా వినయముతో
ఆరాధించి పొగడెదము

మా దేహములకు ఉత్థానం
మా ఆత్మలకు నవజీవం
ఒసగే ప్రభువా ధన్యుడవు
ఆరాధించి పొగడెదము

లేక

అందరు : సకలమునకు ప్రభువా, మిమ్ము మేము స్తుతించు చున్నాము. యేసు క్రీస్తువా, మిమ్ము మేము మహిమ పరుచు చున్నాము. ఏలయన, మీరు మా శరీరములను జీవముతో లేపు వారును, ఆత్మలను రక్షించువారునై యున్నారు.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో ఉండును గాక.

గురువు : నా ప్రభువా, నిజముగా మీరు మా శరీరములను లేపువారును, ఆత్మలను రక్షించు వారును, జీవమును నిత్యము పాలించు వారునై యున్నారు. మీకు నిరంతరము కృతజ్ఞత, ఆరాధన, స్తుతులు చెల్లించుట మా కర్తవ్యము. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

పరిచార : గళములెత్తి పాడుదము
కలసి మనము పాడుదము
అనవరతం జీవించు
సర్వేశ్వరుని స్తుతియించెదము

పరిచార : పరిశుద్ధుడైన ప్రభుదేవా
పరిశుద్ధుడైన బలవంతుడా
పరిశుద్ధుడైన అమరుండా
మాపై దయగా నుండండి

లేక

పరిచార : సహోదరీ సహోదరులారా ! గళమెత్తి మీరు సజీవుడైన దేవుని కీర్తించండి.

అందరు : పరిశుద్ధుడైన దేవా, పరిశుద్ధుడైన బలవంతుడా, పరిశుద్ధుడైన అమరుడా, మాపై దయచూపండి.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో ఉండును గాక

గురువు : మా ప్రభువైన దేవా, జీవదాయకమును, దైవీకమునైన మీ దివ్య సందేశము నాలకించి గ్రహించుటకు, మా బుద్ధి ని ప్రకాశింప జేయండి. ఆత్మ శరీరములకవసరమగు ప్రేమ, ఆశాభావము, రక్షణ మాలో ఫలించుటకును, నిరంతరము మేము మిమ్ము స్తుతించుటకును, మీ కారుణ్యానుగ్రహములచే మాకు తోడ్పడండి. సదా పిత, పుత్ర, పవిత్రాత్మ సర్వేశ్వరా.

అందరు : ఆమెన్

పరిచార : మనమందరము భక్తి శ్రద్ధలతో పవిత్ర సువిశేషమును ఆలకించుదము.

గురువు : సమాధానము + మీతో నుండునుగాక

అందరు : మీ తోను మీ అత్మతోను నుండును గాక

## సువిశేషము

## యోహాను 15: 1-5

అందరు : మన ప్రభువైన క్రీస్తునకు స్తుతి స్తోత్రములు

## యేసు నాథుని దివ్య హృదయమునకు ప్రతిష్టించు జపము

గురువు : యేసు నాథుని దివ్య హృదయమా (అందరు కలిసి) ఈ కార్యాలయమును, దీనిలో పనిచేయువారిని మీకు సమర్పించు చున్నాము. ఈ కార్యాలయములో మీరే రాజుగా నుండి మా ప్రవర్తనములన్నియు ఆధీనపరుచుకొనండి. మేము చేయు కార్యములను ఆశీర్వదించి, మా సంతోషములను పరిశుద్ధ పరచి దు:ఖములో ఓదార్పును దయచేయండి. మాలో ఎవరైనను మిమ్ము నొప్పించిన యెడల మా తప్పులను క్షమించండి. ఈ కార్యాలయములో ఉన్న వారందరిని సమృద్ధిగా అనుగ్రహించండి. మీ వద్ద చేరువరకు

ఆత్మ సంబంధమును శారీరకమునైన సకల ఆపదల నుండి మమ్ము రక్షించండి. పరిశుద్ధ మరియ తల్లి విమల హృదయము, మా తండ్రియైన పునీత యోసేపు గారు మా సమర్పణను మీకు అర్పించి జీవిత కాలమంతయు దీని సజీవ స్మరణ మాలో నిలిపి ఉంచుదురు గాక. ఆమెన్.

గురువు : యేసు నాథుని దివ్యహృదయమా

అందరు : మమ్ము అనుగ్రహించండి

గురువు : పరిశుద్ధ మరియ తల్లి యొక్క విమల హృదయమా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : పునీత యోసేపు గారా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : పునీత మార్గరీతా మరియమ్మా

అందరు : మా కొరకు ప్రార్థించండి

గురువు : ఐగుప్తు దేశంలో బానిసలుగా ఉన్న యిస్రాయేలు ప్రజలను వారి కుటుంబాలను కీడుల నుండి రక్షించిన దేవా ! ఈ కార్యాలయమును, దీనిలో పనిచేయువారిని ఆశీర్వదించండి. ఈ కార్యాలయమునకు తండ్రియైన మీరు, మీ ప్రేమతో ఇక్కడ పనిచేయువారిని సకల కీడుల నుండి రక్షించండి. మన ప్రభువైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మీ అందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.


అందరు : ఆమెన్.

(గురువు భవనమంతటిని పవిత్ర జలముతో ఆశీర్వదించును)

## సమాపన ప్రార్థన

గురువు : (సభ్యులవైపు తిరిగి) కరుణామయుడైన ప్రభువు మిమ్ములను దీవించునుగాక. ఈ భవనమును, ఇక్కడ పని చేయువారిని, దీనిలో నివసించువారిని, వీరికి తోడ్పడుతున్న వారిని, సమస్తమును దేవుడు దీవించును గాక. పరిశుద్ధ మరియతల్లి ప్రార్థనలు వీరికి తోడై ఉండును గాక. ఈ పవిత్ర కార్యములో పాల్గొన్న వారందరిని దేవుడు ఆశీర్వదించును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లపుడును.

అందరు : ఆమెన్.



## యేసు ప్రభు రూపము / స్వరూపము ఆశీర్వదించు ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదా కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ....

గురువు : సజీవ దేవుని రూపముగా మమ్ములను సృష్టించి కాపాడుతున్న ప్రభువైన దేవా, ఈ (రూపమును/స్వరూపమును) ఆశీర్వదించండి. ఈ (రూపము/స్వరూపము) మీ సజీవ సాన్నిధ్యం మాకు గుర్తు చేయును గాక. మాకు సంరక్షణ దయ చేయును గాక. ప్రభువా, మీ (రూపము/స్వరూపము) ప్రతిష్టింపబడుతున్న (గృహమును/స్థలమును) ఆశీర్వదించండి. (కుటుంబ సభ్యులను దీవించండి). ఈ (రూపము/స్వరూపము) ముందు ప్రార్థించు వారికి క్షేమాభివృద్ధిని కలుగజేయండి. పరలోకములో మిమ్ము ముఖాముఖిగా దర్శించు భాగ్యమును మాకు దయచేయండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

# సిలువను ఆశీర్వదించు ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదా కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ....

గురువు : మా ప్రభువైన దేవా! అవమానానికి గుర్తైన సిలువను మహిమకు, రక్షణకు చిహ్నముగా మార్చిన ప్రభువా, మేము మిమ్ము ఆరాధించుచున్నాము. మీ సిలువ మరణము చేత మీరు మమ్ములను రక్షించారు. మీ శ్రమలు మరియు సిలువ మరణమును అనుస్మరింపజేయు ఈ సిలువను + ఆశీర్వదించండి. (ఈ సిలువ స్థాపించబడిన ఈ ప్రదేశమును దీవించండి.) "నశించుచున్న వారికి క్రీస్తు సిలువ మరణమును గూర్చిన సందేశము అర్థ రహితమైనది. కానీ, రక్షింపబడుచున్న మనకు అది దేవుని శక్తి" అను వాక్యమును బట్టి మేము మీ సిలువ మరణమునకు సాక్షులమగనట్లు మమ్ము దీవించండి. ఈ సిలువను, ఈ సిలువ ముందు ప్రార్థించు వారిని, (ఈ సిలువను ధరించు వారిని) ధారళముగా దీవించండి. మీ సిలువ మరణమును ధ్యానించుటకు, మీ రక్షణను పొందుటకు ఈ సిలువ మరియు మా జీవిత సాక్ష్యం కారణమగును గాక! మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

## మరియతల్లి రూపము/స్వరూపము ఆశీర్వాద ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదా కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ....

గురువు : మా ప్రభువైన దేవా! మరియతల్లి ప్రార్థనను మన్నించి కానాపల్లెలో నీటిని ద్రాక్షారసంగా మార్చారు. కల్వరిలో పరిశుద్ధ కన్యమరియమ్మను మాకు తల్లిగా దయచేసారు. ఓ దేవా! పరిశుద్ధ మరియతల్లి గారి ఈ (రూపమును/స్వరూపమును) ఆశీర్వదించండి. ఈ (రూపము/స్వరూపము) ప్రతిష్టింపబడిన స్థలమును ఆశీర్వదించండి. ఈ (రూపము/స్వరూపము) ముందు ప్రార్థించు వారి మొరలను దయతో ఆలకించండి. మరియ తల్లి గారి ప్రార్థన సహాయం ఎల్లప్పుడు మాకు తోడుగా నుండును గాక. మరియతల్లి మీకు సాక్ష్యము వహించినట్లు మేము కూడా నిరంతరం లోకంలో మీకు సాక్షులుగా జీవించుటకు ఆ తల్లి మాకు మాతృకగా ఉండును గాక. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

## జపమాల ఆశీర్వాద ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి

ఆశాభావము సదా కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ....

గురువు : రక్షణ కార్యములో మరియ తల్లిని భాగస్వామిని చేసిన ప్రభువైన దేవా, ఈ (జపమాలను/జపమాలలను) ఆశీర్వదించండి. యేసు ప్రభుని జననము, బహిరంగ జీవితము, శ్రమలు, మరణ, పునరుత్థానములను ధ్యానం చేయుటకు ఈ జపమాల మాకు తోడ్పడును గాక. జపమాలను ప్రార్థించు వారిని ఆశీర్వదించండి. ఈ (జపమాలను/జపమాలలను) ధరించు వారికి సంరక్షణను దయచేయండి. మరియ తల్లి ప్రార్థన సహాయం నిరంతరం వారికి తోడుగా ఉండును గాక. మరియతల్లి ప్రార్థనను మన్నించి కానాపల్లెలో నీటిని ద్రాక్షారసంగా మార్చి, కల్వరిలో పరిశుద్ధ కన్యమరియమ్మను మాకు తల్లిగా దయచేసిన యేసు ప్రభువా, మీ దివ్యమాత మాధ్యస్థం ద్వారా మమ్ములను ఆశీర్వదించుమని మిమ్ము వేడుకుంటున్నాము. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

## పునీతుల రూపము/స్వరూపము ఆశీర్వదించు ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదా కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ....

గురువు : పరిశుద్ధులలో ప్రీతివంతుడై నివసించు ప్రభువైన దేవా, పరిశుద్ధులుగా జీవించుటకు అనుక్షణం మీరు మమ్ము ఆహ్వానిస్తున్నారు. ఓ దేవా! పునీత ........... గారి ఈ (రూపమును /స్వరూపమును) ఆశీర్వదించండి. ఈ (రూపము/స్వరూపము) ప్రతిష్టింపబడు (గృహమును/స్థలమును) ఆశీర్వదించండి. వీరు మీకు సాక్ష్యము వహించినట్లు మేము కూడా నిరంతరం ఈ లోకంలో మీకు సాక్షులుగా జీవించుటకు, సాక్ష్యము నిచ్చుటకు వీరి జీవితం మాకు మాతృకగా ఉండును గాక. వీరి ప్రార్థన సహాయం ఎల్లప్పుడు మాకు తోడుగా ఉండును గాక. పునీత ........... గారి మాధ్యస్థం ద్వారా మమ్ములను ఆశీర్వదించుమని మిమ్ము వేడుకుంటున్నాము. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

# పవిత్ర వస్తువుల ఆశీర్వాదం

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదా కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ....

గురువు : పరిశుద్ధులలో ప్రీతివంతుడై నివసించు ప్రభువైన దేవా, పరిశుద్ధులుగా జీవించుటకు అనుక్షణం మీరు మమ్ము ఆహ్వానిస్తున్నారు. మేము అనుక్షణం పవిత్రులమగుటకు వివిధ మార్గాలను శ్రీసభలో మాకు దయచేసారు. మీ సముఖములోకి తీసుకురాబడిన ఈ పవిత్ర వస్తువులను ఆశీర్వదించండి, పవిత్రపరచండి. ఈ వస్తువులను పవిత్రముగా ఉపయోగించునట్లు మమ్ము దీవించండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

# జెండా ఆవిష్కరణ ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి,
ఆశాభావము సదాకలుగును గాక.

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ.....

గురువు : ప్రభువైన యేసువా, విజయపతాకయైన సిలువ ద్వారా సైతానుపై, లోకముపై, పాపముపై, మీరు విజయాన్ని సాధించారు. విజయపతాకయైన సిలువ, మీరు సాధించిన విజయానికి గుర్తుగా ఉన్నది.

ప్రభువా! మా విచారణ మహోత్సవ ప్రారంభానికి సమావేశమైన మమ్ము ఆశీర్వదించండి. యేసు ప్రభుని తిరుహృదయం మమ్ము అనుగ్రహించును గాక. పరిశుద్ధ మరియతల్లి మరియు పునీత .......... గారి ప్రార్థనలు మాకు తోడుగా నుండును గాక. ఒకే మనస్సుతో, ఒకే హృదయంతో జీవించిన తొలినాటి క్రైస్తవులను అనుసరించే అనుగ్రహం మా విచారణ సభ్యులకు దయచేయండి. ఈ మహోత్సవం మా ఆధ్యాత్మిక ఎదుగుదలకు కారణమగును గాక. ఈ మహోత్సవం సంఘ సభ్యుల మధ్య ప్రేమను, ఐక్యతను వర్ధిల్ల చేయును గాక. ఈ మహోత్సవమునకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ఉండునట్లు మీ కాపుదలను మాపై ఉంచండి.

ప్రభువా! మీ మహిమార్థం మరియు (మరియతల్లి/పునీత ........... గారి) గౌరవార్థం మేము జరుపుకునే విచారణ మహోత్సవ ప్రారంభానికి సూచనగా ఈ పతాకాన్ని మేము ఆశీర్వదిస్తున్నాము. ప్రభువా! మేమిప్పుడు ఆవిష్కరించే పతాకం, ఆధ్యాత్మిక జీవితంలో అంధకార శక్తులతో జరిపే యుద్ధములో మేము సాధించే విజయానికి గుర్తుగా ఉండును గాక.

మన నాథుడైన యేసుక్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసం మనమందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును, + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

(గురువు పతాకముపై పవిత్ర జలమును చల్లుదురు)

## గీతం

జయరాజు యేసు జెండ క్రింద సేవకు వస్తిమి
భయం లేక పరమ బలమొంది మేము సేవ చేయుదము
జయగీతం పాడి యుద్ధము చేసి జయమునొందెదము ॥2॥

1. సేన నాయకుడు నడిపించును మమ్ము దివ్య జ్ఞానముతో
దీనసేవకులమై అనుదినం వెంబడించి సేవచేయుదము
జయగీతం పాడి యుద్ధము చేసి జయమునొందెదము ॥2॥

2. మన దేశమంతయునెప్పుడు యేసుకు స్వంతమవనున్నదో
అంధకారం తొలగి వెలుగొందు కాలము తొందర్లో రావలయున్
జయగీతం పాడి యుద్ధము చేసి జయమునొందెదము ॥2॥

## జెండా అవరోహణ ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి,
ఆశాభావము సదాకలుగును గాక.

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ.....

గురువు : ప్రభువైన యేసువా, విజయపతాకయైన సిలువ ద్వారా సైతానుపై, లోకముపై, పాపముపై, మీరు విజయాన్ని సాధించారు. విజయ పతాకయైన సిలువ, మీరు సాధించిన విజయానికి గుర్తుగా ఉన్నది.

ప్రభువైన యేసువా! మా విచారణ మహోత్సవమును ముగించు ఈ పరిచర్యకు సమావేశమైన మమ్ము ఆశీర్వదించండి. ఒకే మనస్సుతోను, ఒకే హృదయంతోను జీవించిన తొలినాటి క్రైస్తవులను అనుసరించే అనుగ్రహం విచారణ సభ్యులకు దయచేయండి. ఈ మహోత్సవం మా ఆధ్యాత్మిక ఎదుగుదలకు కారణమైనదని మేము విశ్వసిస్తున్నాము. ఈ మహోత్సవం సంఘ సభ్యుల మధ్య ప్రేమను, ఐక్యతను వర్ధిల్ల చేసింది. ఈ మహోత్సవమునకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ఉండునట్లు మీ కాపుదలను మాపై ఉంచినందుకు మీకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము.

మీ మహిమార్థం మరియు (మరియతల్లి/పునీత ........... గారి) గౌరవార్థం మేము జరుపుకున్న విచారణ మహోత్సవ ముగింపుకు సూచనగా ఈ పతాకాన్ని మేము అవరోహణం చేస్తున్నాము.

మన నాథుడైన యేసుక్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసం, మీ అందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును, ఎల్లప్పుడును.

**అందరు :** ఆమెన్.

## గీతం

జయరాజు యేసు జెండ క్రింద సేవకు వస్తిమి
భయం లేక పరమ బలమొంది మేము సేవ చేయుదము
జయగీతం పాడి యుద్ధము చేసి జయమునొందెదము (2)

1. సేన నాయకుడు నడిపించును మమ్ము దివ్య జ్ఞానముతో
దీనసేవకులమై అనుదినం వెంబడించి సేవచేయుదము
జయగీతం పాడి యుద్ధము చేసి జయమునొందెదము (2)

2. మన దేశమంతయునెప్పుడు యేసుకు స్వంతమవనున్నదో
అంధకారం తొలగి వెలుగొందు కాలము తొందర్లో రావలయున్
జయగీతం పాడి యుద్ధము చేసి జయమునొందెదము (2)

## గ్రోటో ఆశీర్వాద ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : మా ప్రభువైన దేవా! మరియతల్లి ప్రార్థనను మన్నించి కానాపల్లెలో నీటిని ద్రాక్షారసంగా మార్చారు. కల్వరిలో పరిశుద్ధ కన్యమరియమ్మను మాకు తల్లిగా దయచేసారు. ప్రభువా, మిమ్ము స్తుతించుటకు, వందనా లర్పించుటకు వచ్చిన మా అందరిని అనుగ్రహించండి. మా మనవులన్నీ మీ దివ్యమాత మాధ్యస్థం ద్వారా మాకు దయచేసి మమ్ములను ఆశీర్వదించుమని మిమ్ము వేడుకుంటున్నాము. సదా సకలమునకు నాథా!

అందరు : ఆమెన్

### మరియ తల్లి స్తోత్ర గీతం

గురువు : నా హృదయము ప్రభువును స్తుతించు చున్నది
నా రక్షకుడగు దేవుని యందు, నా ఆత్మ
ఆనందించుచున్నది

అందరు : ఏలయన, ఆయన తన దాసురాలి దీనావస్థను
కటాక్షించెను ఇక నుండి తరతరముల వారు నన్ను
ధన్యురాలని పిలిచెదరు

గురువు : ఏలయన, సర్వశక్తిమంతుడు నా యెడల గొప్ప కార్యములు చేసెను ఆయన నామము పవిత్రమైనది

అందరు : ప్రభువు పట్ల భయభక్తులు గలవారి మీద ఆయన కనికరము తరతరముల వరకుండును

గురువు : ఆయన తన బాహు బలమును చూపి అహంకారుల దురాలోచనలను విచ్ఛినము కావించెను

అందరు : అధిపతులను ఆసనముల నుండి పడద్రోసి, దీనులను లేవనెత్తెను

గురువు : ఆకలిగొన్న వారిని సంతృప్తి పరచి, ధనవంతులను వట్టి చేతులతో పంపివేసెను

అందరు : మన పితామహులగు అబ్రాహామునకు, అతని సంతతి వారికి తరతరముల వరకు చేసిన వాగ్దానము ప్రకారము తన కనికరమును బట్టి తన సేవకుడగు యిస్రాయేలునకు సహాయము చేసెను

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మలకు స్తుతి కలుగును గాక

అందరు : ఆదిలో వలె అంత్యము వరకు ఆమెన్

సకలమునకు ప్రభుదేవా
మేము మిమ్ము స్తుతించెదము
యేసు నాథా వినయముతో
ఆరాధించి పొగడెదము

మా దేహములకు ఉత్థానం
మా ఆత్మలకు నవజీవం
ఒసగే ప్రభువా ధన్యుడవు
ఆరాధించి పొగడెదము

లేక

అందరు : సకలమునకు ప్రభువా, మిమ్ము మేము స్తుతించు చున్నాము. యేసు క్రీస్తువా, మిమ్ము మేము మహిమ పరుచు చున్నాము. ఏలయన, మీరు మా శరీరములను జీవముతో లేపు వారును, ఆత్మలను రక్షించువారునై యున్నారు.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : నా ప్రభువా, నిజముగా మీరు మా శరీరములను లేపువారును, ఆత్మలను రక్షించువారును, జీవమును నిత్యము పాలించువారునై యున్నారు. మీకు నిరంతరము కృతజ్ఞత, ఆరాధన, స్తుతులు చెల్లించుట మా కర్తవ్యము. సదా సకలమునకు నాథా.

అందరు : ఆమెన్

పరిచార : గళములెత్తి పాడుదము
కలసి మనము పాడుదము
అనవరతం జీవించు
సర్వేశ్వరుని స్తుతియించెదము

పరిచార : పరిశుద్ధుడైన ప్రభుదేవా
పరిశుద్ధుడైన బలవంతుడా
పరిశుద్ధుడైన అమరుండా
మాపై దయగా నుండండి

లేక

పరిచార : సహోదరీ సహోదరులారా ! గళమెత్తి మీరు
సజీవుడైన దేవుని కీర్తించండి.

అందరు : పరిశుద్ధుడైన దేవా, పరిశుద్ధుడైన బలవంతుడా,
పరిశుద్ధుడైన అమరుడా, మాపై దయచూపండి.

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : మా ప్రభువైన దేవా, జీవదాయకమును, దైవికమునైన మీ దివ్య సందేశము నాలకించి గ్రహించుటకు, మా బుద్ధిని ప్రకాశింప చేయండి. ఆత్మ శరీరముల కవసరమగు ప్రేమ, ఆశాభావము, రక్షణ మాలో ఫలించుటకును, నిరంతరము మేము మిమ్ము స్తుతించుటకును, మీ కారుణ్యానుగ్రహములచే మాకు తోడ్పడండి. సదా పిత, పుత్ర, పవిత్రాత్మ సర్వేశ్వరా.

అందరు : ఆమెన్

పరిచార : మనమందరము భక్తి శ్రద్ధలతో పవిత్ర సువిశేషమును ఆలకించుదము.

గురువు : సమాధానము + మీతో నుండునుగాక

అందరు : మీతోను మీ అత్మతోను నుండును గాక

గురువు : పునీత లూకా గారు ప్రకటించిన మన ప్రభువైన యేసు క్రీస్తు పవిత్ర సువిశేషము.

## లూకా 1, 26-38

## వేడుదల

పరిచార : మన మందరము సంతోషముతోను, భక్తి శ్రద్ధలతోను ఈ విధమున ప్రార్థన చేయుదము. "ప్రభువా! మాపై దయ చూపండి".

అందరు : ప్రభువా! మాపై దయచూపండి.

పరిచార : 'ఇదిగో ప్రభువు దాసురాలను' అని దేవుని చిత్తమునకు సంపూర్ణ విధేయత చూపించి వాక్కగు దేవునికి ఈ లోకములో జన్మనిచ్చిన పరిశుద్ధ కన్య మరియమ్మ ఆదర్శములను అనుసరించి వాక్కైన క్రీస్తును ప్రకటింప మమ్ము అనుగ్రహింపుడని మిమ్ము ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మాపై దయచూపండి.

పరిచార : దేవుని మాటలు విశ్వసించి హృదయములో పదిల పరుచుకొని మననము చేసిన పరిశుద్ధ కన్య మరియమ్మవలె దైవవాక్కును ఆలకించి, అనుసరించి జీవింప మాకు తోడ్పడుడని మిమ్ము ప్రార్థించు చున్నాము.

అందరు : ప్రభువా! మాపై దయచూపండి.

పరిచార : ఆదిమాతయైన ఏవ అవిధేయత వలన కలిగిన శాపమును తొలగించుటకు, విధేయత ద్వార రక్షణ కార్యమునకు సహకరించిన పరిశుద్ధ కన్యమరియ వలె మేమును రక్షణ, ఆశాపూరిత నిరీక్షణ యొక్క సాధనములగునట్లు మమ్ము అనుగ్రహింపుడని మిమ్ము ప్రార్థించు చున్నాము.

అందరు : ప్రభువా! మాపై దయచూపండి.

పరిచార : పిత, పుత్ర పవిత్రాత్మలకు మనలను సమర్పించుకొందము

అందరు : మా దేవుడైన ప్రభువా, మీకు మమ్ము సమర్పించు కొనుచున్నాము.

గురువు : మా ప్రభువైన దేవా! పరిశుద్ధ మరియమ్మ గారి మాధ్యస్థము ద్వార మేము చేయు ప్రార్థనలు దయాపూర్వకముగా స్వీకరించి పవిత్రత యందు వర్థిల్లునట్లు మమ్ము అనుగ్రహించండి. జీవితాంతములో కన్య మరియమ్మతో కలిసి మహిమలో ప్రవేశించి పరలోక సౌభాగ్యము అనుభవింప మమ్ము అనుగ్రహించండి. సదా సకలమునకు నాథా!

అందరు : ఆమెన్

## మరియతల్లి స్వరూపమును ఆశీర్వదించుట

గురువు : పరిశుద్ధులలో ప్రీతివంతుడై నివసించు ప్రభువైన దేవా, పరిశుద్ధులుగా జీవించుటకు అనుక్షణం మీరు మమ్ము ఆహ్వానిస్తున్నారు. ఓ దేవా! పరిశుద్ధ మరియతల్లి గారి ఈ రూపమును ఆశీర్వదించండి. ఈ రూపము ప్రతిష్ఠింపబడిన ఈ గ్రోటోను ఆశీర్వదించండి. ఈ గ్రోటో ముందు ప్రార్ధించు వారి మొరలను దయతో ఆలకించండి. ఈ గ్రోటో అనేక మందికి ఆశీర్వాదకరమగునట్లు దయచూపండి. మరియ తల్లి గారి ప్రార్ధన సహాయం ఎల్లప్పుడు మాకు తోడుగా నుండును గాక. మరియ తల్లి మీకు సాక్ష్యము వహించినట్లు మేము కూడా నిరంతరం లోకంలో మీకు సాక్షులుగా జీవించుటకు ఆ తల్లి మాకు మాతృకగా ఉండును గాక. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్


(గురువు పవిత్ర జలముతో ఆశీర్వదించును)

### గీతం

నా హృదయం నిన్నే స్తుతించుచున్నది
చేసినావు నీవు గొప్ప కార్యముల్
స్తుతి మహిమ ప్రభు స్తుతి మహిమా ॥2॥
1. ఒసగినావు నాకు నీ జీవితం
శతకోటి వందనాలు నా ప్రభువా
2. నన్ను ఎన్నుకొన్నావు నీ దాసిగా
ఏ విధముగా తెలిపేది ధన్యవాదముల్

గురువు : (చేతులెత్తి) మిమ్ములను సంరక్షించడానికి ప్రభువైన దేవుడు మీకు తోడుగా ఉండునుగాక. మిమ్ములను పరిపాలించే దేవుడు మీతో వసించును గాక. మిమ్ములను సరియైన మార్గము గుండా నడిపించడానికి, ఆపదల నుండి రక్షించడానికి ఆయన కృప మీపై ఉండును గాక. మరియతల్లి ప్రార్థన సహాయం మీకు, మీ కుటుంబాలకు తోడుగా నుండును గాక. కరుణామయుడైన యేసు ప్రభు తన కుడిహస్తం చాచి మిమ్ములను రోగ విముక్తులను చేయునుగాక. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసం మీ అందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్



# పవిత్ర జల ఆశీర్వాదం

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

గురువు : రోగములను స్వస్థపరచుటకు, దయ్యములను వెళ్ళగొట్టుటకు మానవులకు అధికారమిచ్చిన ప్రభువా, ఆత్మ శరీరములకు సంబంధించిన అన్ని రుగ్మతల నుండి మాకు విడుదలను దయచేయండి. ఒకడు నీటివలనను ఆత్మవలనను జన్మించిననే తప్ప పరలోక రాజ్యమున ప్రవేశింపడు అని పలికిన ప్రభువా, మమ్ములను పవిత్రపరచుటకు ఈ నీటిని ఆశీర్వదించండి.

ఈ పవిత్ర జలమును ఉపయోగించు వ్యక్తులు, ఈ పవిత్ర జలము చిలకరింపబడు స్థలములను సంరక్షించండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

# పద్నాలుగు స్థలాల ఆశీర్వాదం

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

గురువు : మా ప్రభువైన దేవా! మా పాపముల వలన నిర్భాగ్యమైన మరణము మాకు రావలసి యుండెను. కానీ మీ సిలువ మరణము చేత మీరు మమ్ములను రక్షించారు. మీ శ్రమలు మరియు సిలువ మరణమును ధ్యానించుటకు ఉపకరించే పరిశుద్ధ సిలువ మార్గంలోని స్థలాలను ఆశీర్వదించండి. పరిశుద్ధ సిలువ మార్గపు స్థలాల ముందు ప్రార్థించు వారందని ధారళముగా దీవించండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును, + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

# దీక్ష ప్రారంభ ఆశీర్వాదం

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

గురువు : మా ప్రభువైన దేవా! మీ సిలువ మరణము చేత మీరు మమ్ములను రక్షించారు. ఈ తపస్సు కాలంలో మీ శ్రమలు మరియు సిలువ మరణమును భక్తిశ్రద్ధలతో ధ్యానించుటకు దీక్షకు సిద్ధపడిన వీరిని దీవించండి. దీక్ష సందర్భముగా వీరు ధరించే వస్త్రములను, సిలువను, జపమాలను ఆశీర్వదించండి. పరిశుద్ధ గ్రంథాన్ని అనుదినం చదివి ధ్యానించే శక్తిని వీరికి దయచేయండి. దీక్షను నమ్మదగినతనముతో పూర్తి చేయుటకు వీరిని బలపరచండి. వీరి బహిరంగ సాక్ష్యం అనేక మందిని మీ వద్దకు ఆకర్షించును గాక. వీరి కుటుంబ సభ్యులను, వీరికి తోడ్పడుతున్న వారిని దీవించండి. వీరి త్యాగం అనేక మందికి ప్రత్యేకముగా వీరి కుటుంబ సభ్యులకు ఆశీర్వాదకరమగును గాక. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును, + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

## దీక్ష విరమణ ఆశీర్వాదం

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

గురువు : మా ప్రభువైన దేవా! మీ సిలువ మరణము చేత మీరు మమ్ములను రక్షించారు. ఈ తపస్సు కాలంలో మీ శ్రమలు మరియు సిలువ మరణమును భక్తిశ్రద్ధలతో ధ్యానించిన వీరిని దీవించండి. వీరి బహిరంగ సాక్ష్యం అనేక మందిని మీ వద్దకు ఆకర్షించినదని మేము విశ్వసిస్తున్నాము. వీరి త్యాగం అనేక మందికి ప్రత్యేకముగా వీరి కుటుంబ సభ్యులకు ఆశీర్వాదకరముగ మార్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. దీక్షను నమ్మదగినతనముతో పూర్తి చేసిన వీరిని మీ పునరుత్థాన శక్తితో నింపండి. జీవితాంతము వరకు మీకు సాక్షులుగా జీవించుటకు వీరిని దీవించండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును, + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

## పుస్తకాలు, చదువుకు సంబంధించిన వస్తువుల ఆశీర్వాదం

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

గురువు : విజ్ఞానాధిపతియైన మా దేవా! విద్యార్థులపై మీ ఆశీస్సులను కురిపించండి. ఈ (విద్యారిన్థి/విద్యార్థులను) జ్ఞానములో, ప్రాయములో, చదువులో, సంస్కారములో పెంపొంద చేయండి. విజ్ఞాన వెలుగులో పయనించుటకు వీరిని ప్రేరేపించండి. చదువును బోధించు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను దీవించండి. వీరు విద్యనభ్యసించే (పాఠశాలను/కళాశాలను) అనుగ్రహించండి. ఉన్నతమైన స్థానమునకు లేవనెత్తబడే అనుగ్రహం వీరికి దయచేయండి. ఈ (పుస్తకాలను/చదువుకు సంబంధించిన వస్తువులను) దయతో ఆశీర్వదించండి. ఈ (విద్యార్థి/విద్యార్థుల) తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను దీవించండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

## పరీక్షలకు సిద్ధపడే విద్యార్థుల ఆశీర్వాదం

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

గురువు : "నీవు భయపడకుము. నేను నీకు తోడై యుందును" అని పలికిన ప్రభువా, పరీక్ష వ్రాయడానికి సిద్ధమవుతున్న వీరిని ఆశీర్వదించండి. మీ జ్ఞానముతో వీరిని నింపండి. పరీక్షను విజయవంతముగా వ్రాయుటకు వీరికి శక్తిని దయచేయండి. జ్ఞాపకశక్తిని అనుగ్రహించండి. నేర్చుకున్న విషయాలు పరీక్షా సమయములో జ్ఞాపకము ఉండునట్లు దీవించండి. పరీక్షను నిర్భయముగా, ప్రశాంతముగా వ్రాయుటకు ధైర్యమునివ్వండి. మీ పవిత్రాత్మ శక్తితో వీరిని అభిషేకించండి. సకల పునీతుల ప్రార్థనలు మీకు తోడుగా నుండును గాక. వీరితో పాటు పరీక్షను వ్రాస్తున్న వారందరిని దీవించండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును, + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

## వాహనముల ఆశీర్వాదం

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ (3)

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదాకాలము కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ. . .

### కీర్తన 121

గురువు : నేను నా కన్నులనెత్తి కొండల వైపు
పారజూచుచున్నాను. నాకు ఎచటి నుండి
సహాయము లభించును?

అందరు : భూమ్యాకాశములను సృజించిన ప్రభువు
నుండి నాకు సాయము లభించును.

గురువు : ఆయన నిన్ను కాలుజారి పడనీయడు, నిన్ను
కాపాడువాడు నిద్రపోడు.

అందరు : యిస్రాయేలును కాపాడువాడు కునికి
పాట్లుపడడు, నిద్రపోడు.

గురువు : ప్రభువు నిన్ను కాపాడును, నీకు నీడగా
నుండును. ఆయన నీ కుడి ప్రక్కన నిల్చి
నిన్ను రక్షించును.

అందరు : పగలు నీకు సూర్యుని వలన హాని కలగదు.
రేయి చంద్రుని వలన కీడు కలుగదు.

గురువు : ప్రభువు నిన్ను సకల ఆపదల నుండి
కాపాడును. నిన్ను సురక్షితముగా నుంచును.

అందరు : ఆయన నీ రాకపోకలన్నింటను ఇప్పుడు
ఎప్పుడు నిన్ను కాపాడును.

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మలకు మహిమ
కలుగును గాక.

అందరు : ఆదిలో వలె అంత్యము వరకు ఆమెన్.

గురువు : ప్రభువైన యేసువా, ఈ వాహనమును మీకు సమర్పిస్తున్నాము. దీనిని ఆశీర్వదించండి. మా మార్గములో దీపముగా, ప్రకాశముగా నుండండి. ప్రమాదముల నుండి ఈ వాహనమును రక్షించండి. గలిలీయ సరస్సులో శిష్యులను సురక్షితముగా తీరం చేర్చిన ప్రభువా! ఈ వాహనమును నడిపే వారిని, దీనిలో ప్రయాణం చేసే వారిని సురక్షితంగా గమ్యం చేర్చండి. రాకపోకల యందు తోడుగా, నీడగా ఉండండి. ప్రమాదములు, ఆపదల నుండి కాపాడండి. నిర్భయంగా, సంతోష పూర్వకంగా పయనించి సురక్షితంగా గమ్యం చేరుకునే అనుగ్రహం దయచేయండి. ఈ లోక జీవితం పరలోక భవనం వైపు మేము చేసే ప్రయాణమని గుర్తించి మీ సత్యమార్గములోనే పయనించే అనుగ్రహం మాకు దయచేయండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసం మీ అందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

(గురువు వాహనముపై పవిత్ర జలమును చల్లుదురు)

## విత్తనములను/పనిముట్లను ఆశీర్వదించు ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదా కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ....

గురువు : సమస్తమును సృష్టించి పరిపాలించు మా ప్రభువైన దేవా, మా ప్రార్థనలను ఆలకించండి. మీ దీవెనలను కురిపించండి. వ్యవసాయం కొరకు సిద్ధము చేసిన భూమిని, పనిముట్లను, (పశువులను) ప్రత్యేకంగా ఈ విత్తనములను ఆశీర్వదించండి. ఈ ఋతువులో మేము వెదజల్లు విత్తనములు సమృద్ధిగా ఫలించుటకు అనుగ్రహించండి. ఈ పంటకాలమంతా అనుకూల వాతావారణమును ప్రసాదించండి. ఎటువంటి ఆటంకము లేకుండా వ్యవసాయము చేయుటకు కృపను దయచేయండి. నూరంతల ఫలమును దయచేయండి. ఈ ఫలమును పొంది మేము తృప్తి పడి, ఆపదలో ఉన్నవారిని ఆదుకొనుటకు మంచి మనస్సును దయచేయండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

## పశు పక్ష్యాదులను ఆశీర్వదించు ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదా కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ....

గురువు : సర్వాధిపతియైన ప్రభువా, యిస్రాయేలు ప్రజలకు మంచి పంటను, పశువులను ఇచ్చి ఆశీర్వదించిన దేవా, ఈ పక్షులను/పశువులను దీవించి వీటిని పెంపుదల చేయండి. పశు గ్రాసమును, వాటి ఫలమును పొంది ఎదుగుటకు వీటిని అనుగ్రహించండి. వీటిని పోషిస్తూ, సంరక్షిస్తూ వీటి ఫలమును పొందుటకు యజమానులను దీవించండి. వ్యాధుల నుండి వీటిని కాపాడండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

## బావి/బోరును ఆశీర్వదించు ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి
ఆశాభావము సదా కలుగును గాక

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ....

గురువు : మానవుల ఉపయోగార్థం భూగర్భములో ఊటను సృష్టించిన కరుణామయుడైన దేవా, మేము మీకు కృతజ్ఞతలు చెల్లించుచున్నాము. (మేము ప్రారంభిస్తున్న ఈ బోరు బావి పనిని ఆశీర్వదించండి. సమృద్ధిగా నీటిని దయచేయండి. ఈ పనిని చేయు వారందరిని సంరక్షించండి.) ఈ నీటిని ఆశీర్వదించండి. ఈ (బావిలోని/బోరులోని) నీరు అన్ని మలినముల నుండి శుద్ధి పరచబడును గాక. ఈ నీటిని ఉపయోగించువారు బలమును పొందుదురు గాక. (ఈ కుటుంబ సభ్యులను/వీరిని సమృద్ధిగా దీవించండి.) మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

# మృతుల దినాచరణ ప్రార్థన

(ఒక బల్లపై చిన్న స్వరూపమును, రెండు క్రొవ్వొత్తులను వెలిగించి పెట్టవలెను)

గురువు : పిత, పుత్ర పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి,
ఆశాభావము సదా కలుగును గాక.

అందరు : ఆమెన్

గురువు : పరలోకమందున్న మా తండ్రీ...

పరిచారి : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : మా ప్రభువైన దేవా! మీ ఆనంద సంతోషములతో మమ్ము నింపండి. మీ అపారమైన కరుణ మా పాపములను కడిగి వేయును గాక. పునరుత్థాన నిరీక్షణతో మరణించిన మా సహోదరునికి (సహోదరికి) నిత్య జీవమును ప్రసాదించండి. జీవమరణములకు నాథులు నిత్యం పిత, పుత్ర, పవిత్రాత్మ సర్వేశ్వరా!

అందరు : ఆమెన్.

## గీతం

దేవా నీ భవనం ఎంత సుందరం
దానిలో నివసించే వారు ధన్యులు
కన్నులలో దివ్య జ్యోతి వెలుగుచున్నది
చెవులలో నీ దివ్యవాణి మ్రోగుచున్నది
నీవు లేక వేయిదినముల్ గడుపుటకన్న
నీ సన్నిధిలో ఏకదినం ప్రీతిదాయకం

అఖిలలోక నాయకా నీ పాదపీఠం
తిరువరములు నిండియున్న పుణ్యతీర్థం
నిత్యజీవమొసగు క్రొత్త ప్రేమ మందిరం
దేవదూతలు పాడుచున్న శ్రేష్ఠమందిరం

(గురువు ఇంటిని పవిత్ర జలం చల్లి ఆశీర్వదిస్తారు)

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : పాపులను పవిత్ర పరచువారు, మరణించిన వారికి పునరుత్థానం దయచేయువారు, మా క్రియలను బట్టి మాకు ప్రతి ఫలమును ఒసగువారైన దేవా! మా సహోదరుని (సహోదరి) పాపములను మన్నించండి. మీరే జీవమరణములకు నాథులు నిత్యం, పిత, పుత్ర, పవిత్రాత్మ సర్వేశ్వరా!

అందరు : ఆమెన్

## సువిశేషము

## యోహాను 5,24-29 (లేదా) యోహాను 14,1-6

## వేడుదల

పరిచార : మనమందరము అనుతాపముతోను, భక్తిశ్రద్ధలతోను మరణించిన మన (సహోదరుని, సహోదరి) ఆత్మకు నిత్య సౌభాగ్యమును దయచేయుమని ఈ విధమున ప్రార్థించుదము, "ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి"

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : అనంతమైన ప్రేమతో మానవుని సృష్టించి, అపారమైన కృపతో రక్షించిన దేవా! పాపఋణముల నుండి విమోచనమొసగమని ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : తన జీవిత కాలములో చేసిన సత్క్రియలను, దానధర్మములను, ప్రార్థనలను పరిగణించి, ఇతడు (ఈమె) అనుభవించవలసిన శిక్షల నుండి విడుదల దయచేయుమని మేము మిమ్ము ప్రార్థించుచున్నాము

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : నేడు నీవు నాతో పరలోకమున ఉందువని హృదయ పరివర్తన చెందిన నేరస్తునితో పలికిన ప్రభువా! ఇతని (ఈమె) ఆత్మలో గల పాపపు మరకలను కడిగి పవిత్ర పరచుమని మేము మిమ్ము ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : అద్భుతకరమైన పునరుత్థానము ద్వారా మానవాళిని ఆనందముతో నింపిన లోకరక్షకుడైన ప్రభువా! ఇతని (ఈమె) ఆత్మను ప్రకాశింపజేయుమని మేము మిమ్ము ప్రార్థించుచున్నాము

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : క్రీస్తు శ్రీసభకు అధిపతియైన (పేరు) పాపుగారి కొరకు మా అతిశ్రేష్ఠ పీఠాధిపతులు .... (పేరు) గారి కొరకు, మా పీఠాధిపతులు .... (పేరు) గారి కొరకు తదితర పీఠాధిపతుల కొరకు వారి సహసేవకుల కొరకు మిమ్ము మేము ప్రార్థించుచున్నాము.

అందరు : ప్రభువా! మా ప్రార్థన ఆలకించండి

పరిచార : పిత, పుత్ర, పవిత్రాత్మలకు మనలను సమర్పించుకొందము.

అందరు : మా దేవుడైన ప్రభువా, మీకు మమ్ము సమర్పించు కొనుచున్నాము.

గురువు : కరుణామయుడవైన ప్రభువా! విలపించు వారి మొరను ఆలకించండి. దు:ఖించు వారికి మీ అభయము నొసగండి. మీ వాగ్దానముల నిరీక్షణతో ఈ సహోదరుని/ సహోదరిని ఓదార్చండి. జీవ మరణములకు నాథులు నిత్యం పితా, పుత్రా, పవిత్రాత్మ సర్వేశ్వరా.

అందరు : ఆమెన్

## గీతం

గురువు : ఉన్నతరాజా యేసునాథా, మృతులెల్లరు
తేజోమయమౌ ముఖముతో లేచు, వరమొసగండి

అందరు : ఉన్నతరాజా యేసునాథా.......

గురువు : అంతిమదినము విజయ ప్రభలో విశ్వమంతా
మారుమ్రోగే కాహళనాదం పరిపూజితము

అందరు : ఉన్నతరాజా యేసునాథా.........

గురువు : అంత్యములేని అవికల మోదం చవిచూచుటకు
మృతులను చేర్చు మహిమ లోలుకు పరలోకంలో

అందరు : ఉన్నతరాజా యేసునాథా.........

## కీర్తన 130

పరిచార : ప్రభువా! హృదయాంతరాళము నుండి
నేను నీకు మొరపెట్టుచున్నాను
మృతులకు పునరుత్థానం దయచేయు దేవా
మీ పవిత్ర నామముకు స్తుతి కలుగు గాక!

(సమూహం రెండు గణములుగా చెప్పుదురు)

ప్రభువా! హృదయాంతరాళము నుండి
నేను నీకు మొరపెట్టుచున్నాను
నా మొరను ఆలకించండి
దేవా మీ చెవి యొగ్గి
నా ప్రార్థన నాలకించండి
ప్రభువా! నీవు నా దోషములు లెక్కించినచో
నీ యెదుట నిలువగల వాడెవడు
ఏలయనగా పాపవిమోచనము
మీరే మాకు అనుగ్రహిస్తారు
ప్రభువా! నేను నిన్ను శరణు వేడుకొనుచున్నాను
నీ వాగ్దానమును నమ్మి ఆశతో ఉన్నాను
కావలి వారు వేకువ జాము కొరకు
వేచియున్నట్లు నేను నీ రాకకై వేచియున్నాను
వేకువజాము కొరకు వేచియున్న కావలి వారివలె
ఇస్రాయేలీయులు ప్రభువు కొరకై వేచియున్నారు.
ఏలయనగా ఆయన దయామయుడు
సంపూర్ణ రక్షణ నొసగువాడు
సమస్త పాపములనుండి
ఇస్రాయేలీయులను రక్షించువాడు
పితా, పుత్రా, పవిత్రాత్మకు మహిమ కలుగు గాక!
ఆది అంత్యముల వరకు సదా ఆమెన్.

పరిచార: ప్రభువా! హృదయాంతరాళము నుండి నేను నీకు మొరపెట్టుకొనుచున్నాను. మృతులకు పునరుత్థానం దయచేయు దేవా మీ పవిత్ర నామమునకు స్తుతి కలుగును గాక! ప్రార్థించుదము సమాధానము మనతో ఉండును గాక!

**గురువు :** సజీవము, జీవదాయకమునైన వాక్కుచే లాజరుని సమాధి నుండి లేపిన ప్రభువా! ఆ వాక్కుచే మహిమాన్వితమైన కడతీర్పు దినమున ఈ సహోదరుని/సహోదరిని మీ కుడి ప్రక్కన నిలుపండి. మీరే పాపములు క్షమించువారు, కరుణామయులు, న్యాయమూర్తులునైయున్నారు. జీవ మరణములకు నాధులు నిత్యం, పితా, పుత్రా, పవిత్రాత్మ సర్వేశ్వరా!

**అందరు :** ఆమెన్. ప్రభువా ఆశీర్వదిచండి.

**గురువు :** ప్రభువా! మరణించిన వారిని కనికరముతో పునరుత్థానం దయచేయండి. జీవించు వారిని దయాపూర్వకముగా సంరక్షించండి. జీవ మరణములకు నాథులు, నిత్యం పితా, పుత్రా, పవిత్రాత్మ సర్వేశ్వరా!

**అందరు :** ఆమెన్. ప్రభువా ఆశీర్వదించండి

**గురువు :** సకలమునకు నాథుడు, దేవుడునైన యేసు ప్రభువా! మీ సిలువ గుర్తుతోనూ, దేవదూతల సమూహముతోనూ ఆకాశమండలమున ప్రత్యక్షమై పరలోక రాజ్యపు తలుపులు తెరువబడి మరణించిన వారు అక్షయులై సమాధి నుండి లేచి వేరు చేయబడే కడతీర్పు దినమున ఎన్నుకొనబడిన వారి కొరకు లోకారంభము నుండి సిద్ధమొనర్చబడిన పరలోక రాజ్యములోనికి ఈ కుటుంబం నుండి ఎడబాసిన ..........గారిని స్వీకరించండి. ఈ (సహోదరుని/సహోదరి) ఆత్మకు నిత్య సౌభాగ్యమును ప్రసాదించండి. ఈ (సహోదరుని/సహోదరి) బంధువులను మిత్రులను ఓదార్చండి. ఈ పుణ్యకార్యములలో పాల్గొని, ఈ (సహోదరుని/సహోదరి) కొరకు ప్రార్థించిన వారందరిని సమృద్ధిగా దీవించండి. ఇప్పుడును, ఎప్పుడును, + ఎల్లప్పుడును,

**అందరు :** ఆమెన్.

## ఆహార ఆశీర్వాద ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి,
ఆశాభావము సదా కలుగును గాక.

గురువు : పరలోకమందున్న మా తండ్రీ...

పరిచార : ప్రార్థించుదము సమాధానము మనతో నుండును గాక.

గురువు : మా ప్రభువైన యేసువా! మీ నామమున గుమికూడియున్న మమ్ములందరిని మీ దయగల హస్తాన్ని చాచి దీవించండి. "నీవు నొసటి చెమటోడ్చి పొట్టకూడు సంపాదించు కొందువు" అని ఆదాముతో పలికిన దేవా, ఈ కుటుంబ సభ్యులందరి/విచారణ సభ్యుల/ఉపకారుల కష్టార్జిత ఫలమును ఆశీర్వదించండి. ......... సందర్భంగా తయారు చేయబడిన ఈ ఆహార పదార్థాలను దీవించండి. దీనిని తయారు చేసిన వారు, భుజించు వారు శారీరక పుష్టిని, ఆధ్యాత్మిక బలాన్ని పొందుటకు అనుగ్రహించండి. మేమందరము కలిసి భుజించడం ద్వారా సహవాసములో ఎదుగుటకు మమ్ము కరుణించండి. మన ప్రభువైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో ఉండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్.

(గురువు ఆహార పదార్థాల మీద పవిత్ర జలాన్ని చల్లుదురు)

# అన్నప్రాసన సందర్భమున చేయు ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి,
ఆశాభావము సదా కలుగును గాక.

గురువు : పరలోకమందున్న మా తండ్రీ..

**సువిశేషం : యోహాను 6: 27-35**

గురువు : "నేనే జీవహారము" అని పలికిన యేసు ప్రభువా! ఈ చిన్నారిపై మీ దీవెనలు కురిపించండి. ఈ శిశువునకు మొదటి సారి అన్నము తినిపించే ఈ సందర్భముగా మీ దయగల హస్తమును చాచి ఈ శిశువును దీవించండి. మంచి ఆరోగ్యమును, దీర్ఘాయుష్షును ప్రసాదించండి. జ్ఞానవరముతో నింపండి. జ్ఞానమందు, ప్రాయమందు వర్ధిల్లుచు, మీ అనుగ్రహమును ప్రజల ఆదరాభిమానములను పొందుటకు ఈ శిశువును అనుగ్రహించండి. మీ భయభక్తుల్లో ఎదిగే వరమును ప్రసాదించండి. ఈ చిన్నారి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను దీవించండి. ఈ శిశువునుకు పరిచర్య చేస్తున్న వారిని దీవించండి. ప్రత్యేకముగా శిశువునకు తినిపించే ఈ అన్నమును దీవించండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

## పుట్టు వెంట్రుకలు తీయు సందర్భమున చేయు ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి,
ఆశాభావము సదా కలుగును గాక.

గురువు : పరలోకమందున్న మా తండ్రీ..

**సువిశేషం : లూకా 2: 22-34**

గురువు : "చిన్న పిల్లలను నా దగ్గరకు రానీయుడి" అని పలికిన దేవా! నీ సన్నిధికి తీసుకొని రాబడిన ఈ చిన్నారిని దయతో దీవించండి. మీకు కృతజ్ఞతా పూర్వకంగా పుట్టువెంట్రుకలు సమర్పించ తీసుకురాబడిన ఈ బిడ్డను అనుగ్రహించండి. దైవ ప్రేమ, మానవ ప్రేమలో వర్థిల్లుటకు, క్రమశిక్షణలో - కర్తవ్య నిర్వహణలో పరిశుద్ధాత్మ శక్తితో నడుచుటకు ఆశీర్వదించండి. జ్ఞానమందు, ప్రాయమందు వర్థిల్లుచు, మీ అనుగ్రహమును ప్రజల ఆదరాభిమానములను పొందుటకు ఈ శిశువును అనుగ్రహించండి. మీ భయభక్తుల్లో ఎదిగే వరమును ప్రసాదించండి. ఈ చిన్నారి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను దీవించండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

## చెవులు కుట్టించు సందర్భమున చేయు ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి,
ఆశాభావము సదా కలుగును గాక.

గురువు : పరలోకమందున్న మా తండ్రీ..

**సువిశేషం : లూకా 2: 22-34**

గురువు : మహిమాన్వితుడవైన యేసు ప్రభువా! చెవులు కుట్టించబడుటకు తీసుకురాబడిన ఈ బిడ్డను మీ అనుగ్రహముతో నింపి కేవలం శారీరక సౌందర్యమే కాకుండా, దేవుని వాక్కును విని ఆంతరంగిక సౌందర్యంలో ఎదుగుటకు కూడా శ్రద్ధ వహించునట్లు దీవించుమని ప్రార్థించుచున్నాము. జ్ఞానమందు, ప్రాయమందు వర్ధిల్లుచు, మీ అనుగ్రహమును ప్రజల ఆదరాభిమానములను పొందుటకు ఈ శిశువును అనుగ్రహించండి. మీ భయభక్తుల్లో ఎదిగే వరమును ప్రసాదించండి. ఈ చిన్నారి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను దీవించండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్

## అక్షరాభ్యాస సందర్భమున చేయు ప్రార్థన

గురువు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున

అందరు : ఆమెన్

గురువు : మహోన్నత స్థలములో దేవునికి మహిమ ॥3॥

అందరు : ఆమెన్

గురువు : భూలోకములో మానవులకు శాంతి,
ఆశాభావము సదా కలుగును గాక.

గురువు : పరలోకమందున్న మా తండ్రీ..

**సువిశేషం : లూకా 2: 41-52**

గురువు : విజ్ఞానాధిపతియైన దేవా! అక్షరాభ్యాసముకై తీసుకురాబడిన ఈ బిడ్డపై మీ ఆశీస్సులు కురిపించండి. జ్ఞానములో, ప్రాయములో, చదువులో, సంస్కారములో పెంపొందచేయండి. విజ్ఞాన వెలుగులో పయనించుటకు ప్రేరేపించండి. ఇతనికి (ఈమెకు) చదువును బోధించు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను దీవించండి. ఈ చిన్నారి చదివే పాఠశాలను అనుగ్రహించండి. ఉన్నతమైన స్థానమునకు లేవనెత్తబడే అనుగ్రహం ఈ చిన్నారికి దయచేయండి. జ్ఞానమందు, ప్రాయమందు వర్థిల్లుచు, మీ అనుగ్రహమును ప్రజల ఆదరాభిమానములను పొందుటకు ఈ శిశువును అనుగ్రహించండి. మీ భయభక్తుల్లో ఎదిగే వరమును ప్రసాదించండి. ఈ చిన్నారి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను దీవించండి. మన నాథుడైన యేసు క్రీస్తు కృప, తండ్రియైన దేవుని ప్రేమ, పవిత్రాత్మ సహవాసము మనమందరితో నుండును గాక. ఇప్పుడును, ఎప్పుడును + ఎల్లప్పుడును.

అందరు : ఆమెన్